ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 14 అక్టోబర్ 2026 | సంపుటి: 28 సంచిక: 178
Wednesday 14 octobar 2026 | Vol.No 28 Issue No .178
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ..
# కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!

- ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణపై సుప్రీంకోర్టు నోటీసులు
- కేంద్రం, ఎన్నికల సంఘం సమాధానాలు ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ నవంబర్ 2న జరిగే అవకాశం
- 2023 చట్టంలోని సెక్షన్ 16ను సవాల్ చేసిన ఏడీఆర్
- రక్షణ వల్ల జవాబుదారీతనం తగ్గుతుందని ఏడీఆర్ వాదన





ఢిల్లీ : ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయపరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) తన పిటిషన్‌లో పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది.

అసలు వివాదం ఏంటి?

2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) మిగతా 2లో..

# ఓటములకు ఓటర్ల జాబితా కారణమా?

- రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు
- గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న
- గాంధీనగర్‌లో 41 ఏళ్లుగా కాంగ్రెస్ గెలవలేదని గుర్తుచేసిన హోంమంత్రి
- ప్రధాని మోదీకి ప్రజామద్దతుకు గుజరాత్ విజయమే నిదర్శనమని వ్యాఖ్య
- ప్రతికూల రాజకీయాలు వీడి క్షేత్రస్థాయిలో పనిచేయాలని కాంగ్రెస్‌కు సూచన



ఢిల్లీ : కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ మిగతా 2లో..




## తెలంగాణ సాహిత్య అకాడెమీలో
# ఏం జరుగుతోంది?

- అకాడెమీలో అధికారి మకాం
- గడువు దాటినా మాతృశాఖకు రిపోర్టు చేయని వైనం
- సర్వీసు మొత్తం డిప్యుటేషన్ల పర్వం!

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 13, విజన్ ఆంధ్ర: తెలంగాణ అంటేనే వెంటనే స్ఫురించేది కవులు, కళాకారుల కలం, గళం... ఆట పాట... ఉద్యమాల గడ్డ... అరవై సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించాక ఇక్కడి సాహిత్యాన్ని బతికించుకోవాలని, మరుగున పడిన తెలంగాణ సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని, కవులు, రచయితలకు ఆలంబనగా నిలవాలని, మొత్తంగా తెలంగాణ సాహిత్యపు అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడాలన్న సమున్నత ఆశయంతో స్థాపించబడిందే తెలంగాణ సాహిత్య అకాడెమీ. నగరం నడిబొడ్డున, తెలుగు సంస్కృతికి నిలయమైన రవీంద్ర భారతి ప్రాంగణంలోని కళాభవన్ లో కొలువుదీరిన ఈ సాహిత్య అకాడెమీ ఒకప్పుడు కవులు, రచయితలతో కళకళలాడేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా మిగతా 2లో..

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ



హైదరాబాద్ : ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను మిగతా 2లో..

## చిరగని, భద్రపరిచే బేస్ మీసేవా సర్టిఫికెట్ల ఆవిష్కరణ

ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రజా భవన్‌లో ఆధునిక, చిరగని, భద్రపరిచే బేస్ మీసేవా స్టేషనరీని ప్రారంభించారు



హైదరాబాద్ : ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్ల భద్రత, మన్నిక మరియు దీర్ఘకాలిక పరిరక్షణను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ, తెలంగాణ ప్రభుత్వ గౌరవనీయ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ ట కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారు, ఈ రోజు హైదరాబాద్‌లోని బేగంపేటలో గల ప్రజా భవన్‌లో ఆధునిక, చిరగని, భద్రపరిచే బేస్ మీసేవా స్టేషనరీని ప్రారంభించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డి) కమిషనర్ శ్రీ టి. రవి కిరణ్, ఐ.ఎఫ్.ఎస్., శాఖాపరమైన అధికారులు మరియు ఎంపిక చేసిన ప్రింటింగ్ మిగతా 2లో..

## విజన్ ఆంధ్ర స్పెషల్ స్టోరీ ...
# అంబులెన్స్‌కు తప్పని తిప్పలు

హైదరాబాద్ రాజధానిలో ప్రాణాలు పోతున్నా పట్టింపు లేని జనం



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ మహానగరం వేగంగా పరుగులు పెడుతోంది. కానీ అదే వేగం ఇప్పుడు ఎంతో మంది ప్రాణాల మీదకు తెస్తోంది. నిత్యం పెరుగుతున్న వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్ లతో అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు కూడా కదలలేని పరిస్థితి ఏర్పడింది. సైరన్ వేసుకుంటూ అంబులెన్స్ వస్తున్నా దారి ఇవ్వని వైనం ప్రతిచోటా కనిపిస్తోంది. ప్రాణం పోతుంటే కూడా పట్టించుకోని మానవత్వం ఎటు పోతోందనే ప్రశ్న ఇప్పుడు తెలంగాణ ప్రజలను తొలిచేస్తోంది. మిగతా 2లో..

# ఓట్ చోరీలో వాచ్ చోరీ!... సీఎం చేతికే టోకరా!

ఓటును కాపాడబోయి వాచ్ పోగొట్టుకున్న ముఖ్యమంత్రి - ఢిల్లీలో కలకలం!



తెలంగాణ స్టేట్ బ్యూరో, ఢిల్లీ - విజన్ ఆంధ్ర (13 అక్టోబర్):

**ఇది అసలు సిసలు "చోరీ పే చోరీ"**

దేశమంతా ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతుంటే, ఢిల్లీ వేదికగా జరిగిన నిరసనలో మాత్రం ఓ ముఖ్యమంత్రి వాచ్ చోరీ జరిగింది. సోమవారం జంతర్ మంతర్ వద్ద జరిగిన ఇండియా కూటమి మహాధర్నాలో ఈ షాకింగ్ ఘటన మిగతా 2లో..

# బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్





సంగారెడ్డి, డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అన్ని జిల్లాలలో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాల్లో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులను మిగతా 2లో..

# బెజవాడలో విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమం



- ఒకే వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్
- యువత ఉత్సాహాన్ని చూసి పులకించిన చంద్రబాబు
- విజయవాడ ఉత్సవాల వేదికగా గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రకటన
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి మిగతా 2లో..
- యువత ఉత్సాహం చూస్తుంటే 2047 నాటికి భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుందని ధీమా
- రాష్ట్రాలు వేరైనా దేశాభివృద్ధే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టీకరణ

## విజన్ ఆంధ్ర స్పెషల్ గ్రౌండ్ రిపోర్ట్...



# సిగ్నల్ కు ఆగని వాహనాలు... ఒక్క నిమ్మకాయతో ఆగుతున్నాయి!

- రోడ్లపై స్పీడ్ బ్రేకర్ కు ఆగని బండి..
- దిష్టి నిమ్మకాయకు సడన్ బ్రేక్!



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): నేటి ఆధునిక సమాజంలో టెక్నాలజీ ఎంతగా పెరిగిందో, మూఢనమ్మకాలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రత్యక్ష నిదర్శనమే రోడ్లపై కనిపిస్తున్న దృశ్యాలు. ట్రాఫిక్ సిగ్నల్ మిగతా 2లో..





## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ భేటీ

విజన్ ఆంధ్రా హత్నూర : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత ఖర్గేకు గాలి అనిల్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు తెలంగాణలో పార్టీ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేపడుతున్న చర్యలను అనిల్ కుమార్ ఎఐసిసి అధ్యక్షుడికి వివరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని ఖర్గే ఈ సందర్భంగా సూచించారు.



## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

## బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణ, పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై ఆమె సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాణీ ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాల్లో అన్ని గ్రామాలు, పట్టణాల్లో బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకరమైన వాతావరణంలో, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించడంతో పాటు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు ఉపయోగపడే సందేశాలతో పాటలు రూపొందించేలా మహిళా సంఘాలు, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను సంబంధిత జిల్లాలకు బదిలీ చేసినట్లు ఆమె తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళిక రూపొందించడంతో పాటు సంబంధిత వివరాలతో ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ పాండు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, డీఆర్‌డీఓ ఏపీడీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీలో వాచ్ చోరీ!... సీఎం చేతికే టోకరా!

చోటుచేసుకుంది.
సీన్ బై సీన్ ఏం జరిగిందంటే..?
రాహుల్ గాంధీ పిలుపుతో ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులంతా ఢిల్లీలో మోహరించారు. నినాదాలు, ప్లకార్డులు, తోపులాట.. మీడియా కెమెరాలు.. ఈ హడావుడిలో ఓ సీఎం చేతికి ఉన్న ఖరీదైన బ్రాండెడ్ వాచ్ మాయమైంది! ధర్నా ముగిసి, కారు ఎక్కబోతుండగా లుక్ వేసుకుంటే.. చేతికి వాచ్ లేదు! ఒక్కసారిగా సీఎం సిబ్బంది షాక్. వెంటనే ఢిల్లీ పోలీసులకు సమాచారం. సీసీ కెమెరాలు చెక్ చేస్తున్నారు.
ఎవరి వాచ్ ఎంత విలువ
ఆ వాచ్ విలువ లక్షల్లో ఉంటుందని, ప్రముఖ స్విస్ బ్రాండ్ కు చెందినదని టాక్. అయితే భద్రతా కారణాల వల్ల ఆ సీఎం పేరును అధికారికంగా బయట పెట్టడం లేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆ ముఖ్యమంత్రి ఎవరో అంటూ పెద్ద చర్చే నడుస్తోంది.
నెటిజన్ల సెటైరికల్ పంచులు – మీమ్స్ వైరల్:
ఈ న్యూస్ తో నెట్టింట్లో నవ్వులు పూయిస్తున్నారు.
"ఓటును కాపాడటానికి వెళ్తే.. వాచ్ పోయింది సామీ!"
"చోరీని ఆపడానికి వెళ్లిన చోటే చోరీ జరిగింది – ఇదేం విడ్డూరం!"
"ఓటుకే దిక్కు లేదు.. వాచ్ కి ఏం దిక్కు ఉంటుంది?"
అంటూ ట్రోల్స్ వస్తున్నాయి.
పోలీసుల దర్యాప్తు:
ఢిల్లీ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిరసన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. అది నిజంగా చోరీనా? లేక తోపులాటలో కిందపడిపోయిందా? అనే కోణంలో కూడా విచారణ చేస్తున్నారు. ఏదేమైనా.. ఓట్ల చోరీని ప్రశ్నించడానికి వెళ్లిన వేదికపైనే వాచ్ చోరీ జరగడం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యింది!

## బెజవాడలో విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమం

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రాకతో విజయవాడ నగరం దద్దరిల్లిపోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'విజయవాడ ఉత్సవ్ 2.0' సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌తో కలిసి ఆయన వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్విగ్నంగా ప్రసంగించారు. దుర్గమ్మ, భారత్ మాత, తెలుగు తల్లికి జయజయధ్వానాలు పలుకుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, సభకు హాజరైన యువత ఉత్సాహాన్ని చూసి పులకించిపోయారు. "విజయ్ రాకతో మీ ఉత్సాహం చూస్తుంటే విజయవాడ దద్దరిల్లిపోతోంది" అంటూ సభికులను ఉత్తేజపరిచారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దళపతి విజయ్ మొట్టమొదటిసారిగా మరో రాష్ట్రానికి వచ్చారని, ఆ గడ్డ పవిత్రమైన విజయవాడ కావడం, దుర్గమ్మ తల్లే ఆయన్ను ఇక్కడికి పిలిపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. తమిళనాడును అభివృద్ధి చేయాలనే బలమైన పట్టుదలతో, కేవలం రెండేళ్లలోనే పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి విజయ్ అని కొనియాడారు. ఆయన పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు జాతీయ రాజకీయాలు, నదుల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాలు వేరు కావచ్చు, కానీ మా అందరి అభిమతం ఒకటే. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలు బాగుండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని చెబుతూ, గోదావరి–కావేరి నదుల అనుసంధానం త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. "దుర్గమ్మ తల్లి సాక్షిగా, మన విజయవాడ నుంచే గోదావరి, కృష్ణమ్మ తల్లులు కలుస్తాయి. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు అనుసంధానమై నాలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు. వేదిక కింద ఉన్న యువతను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే భారతదేశ భవిష్యత్తుపై తనకు సంపూర్ణ విశ్వాసం కలుగుతోందని చంద్రబాబు అన్నారు. "టెక్నాలజీ, నాలెడ్జ్‌తో భారత యువత ప్రపంచంలో ఏదైనా సాధించగలదు. మీ ఉత్సాహం చూశాక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ఆధ్యాత్మికతను జోడించి ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని, విజయవాడ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.

## సిగ్నల్ కు ఆగని వాహనాలు... ఒక్క నిమ్మకాయతో ఆగుతున్నాయి!

ఎర్రగా వెలుగుతున్నా లెక్కచేయకుండా దూసుకుపోయే వాహనాలు, స్పీడ్ బ్రేకర్ ఉన్నా వేగం తగ్గించకుండా వెళ్లే డ్రైవర్లు, రోడ్డు మధ్యలో ఒక నిమ్మకాయ, నాలుగు కుంకుమ చుక్కలు, ఒక కోడిగుడ్డు కనిపిస్తే చాలు ఒక్కసారిగా బ్రేక్ వేసి ఆగిపోతున్నారు. వంద కిలోమీటర్ల వేగంతో వచ్చే లారీ అయినా, ఖరీదైన కారు అయినా నిమ్మకాయ ముందు తలవంచాల్సిందే. ఇదే నేటి సమాజంలో మూఢనమ్మకం ఎంత లోతుగా పాతుకుపోయిందో చెప్పడానికి నిలువుటద్దం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. తెల్లవారుజామునే మూడు రోడ్లు, నాలుగు రోడ్ల కూడళ్లలో దిష్టి తీసి పారేసిన నిమ్మకాయలు, కోడిగుడ్లు, కుంకుమ, పసుపు, సింధూరం రాసిన బొమ్మలు, విరిగిన గుమ్మడికాయలు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల అయితే ఏకంగా కోడిని కోసి రక్తాన్ని రోడ్లపై చల్లుతున్న దారుణాలు కూడా జరుగుతున్నాయి. అమావాస్య, పౌర్ణమి, శుక్రవారం వచ్చిందంటే చాలు రోడ్లపై నిమ్మకాయల జాతరే కనిపిస్తోంది. పట్టణాల్లోనే కాదు, పల్లెల్లో, జాతీయ రహదారులపై కూడా ఈ తంతు కొనసాగుతోంది. ఒకప్పుడు నిమ్మకాయ అంటే పులిహోరలోకి, పచ్చడిలోకి, నిమ్మరసం తాగడానికి, వంటల్లో రుచి కోసం వాడేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నిమ్మకాయను దిష్టి తీయడానికి, చేతబడి చేయడానికి, క్షుద్రపూజలకు ఎక్కువగా వాడుతున్నారు. మందులతో తగ్గని రోగం మంత్రంతో తగ్గుతుందని, డాక్టర్ చేయలేనిది మంత్రగాడు చేస్తాడని గట్టి నమ్మకం పెంచుకుంటున్నారు జనం. దుకాణంలో బేరాలు లేకపోయినా, పిల్లలు మొండిగా మారినా, కుటుంబంలో గొడవలు వచ్చినా వెంటనే దిష్టి అంటూ నిమ్మకాయల మీద పడుతున్నారు. అసలు భయం ఎక్కడంటే, సిగ్నల్ దాటినా తప్పులేదు కానీ నిమ్మకాయను మాత్రం దాటకూడదు అనే బలమైన అపోహ ప్రజల్లో నాటుకుపోయింది. నిమ్మకాయను తొక్కితే అరిష్టం జరుగుతుందని, తమ కుటుంబానికి కీడు జరుగుతుందని, దారిద్ర్యం చుట్టుకుంటుందని భయపడుతున్నారు. అందుకే డ్రైవర్ ఎంత రద్దీలో ఉన్నా, ఎంత ఆత్రుతలో ఉన్నా నిమ్మకాయను చూడగానే పక్క నుంచి తప్పించుకుని వెళ్తున్నాడు తప్ప మీద నుంచి వెళ్లడం లేదు. చదువుకున్న ఉద్యోగులు, పెద్ద పెద్ద వ్యాపారులు కూడా ఈ విషయంలో వెనుకాడడం లేదు. అయితే ఈ మూఢనమ్మకం ఇప్పుడు ప్రమాదాలకు కారణమవుతోంది. రోడ్ల మధ్యలో పడేసే ఈ నిమ్మకాయలు, గుడ్ల వల్లనే ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగంగా వస్తున్న వాహనం ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడం వల్ల వెనుక వచ్చే వాహనాలు ఢీకొని చైన్ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో ఈ నిమ్మకాయలు, గుడ్లలోని జిగురు కనిపించక ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయి పడిపోతున్నాయి. గుడ్డు పగిలి జారిన ప్రాంతంలో జారిపడి గాయాలపాలవుతున్నారు. దిష్టి పోవాలని చేసే పని ఇంకొకరి ప్రాణాల మీదకు తెస్తోంది. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై, స్వచ్ఛంద సంస్థలపై ఉంది. మూఢనమ్మకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి. దిష్టి తీయడం తప్పు కాదు, కానీ దాన్ని రోడ్లపై కాకుండా తమ ఇంటి పరిధిలో, చెత్తకుండీలో వేయాలని సూచించాలి. మందుల కంటే మంత్రమే మేలు అనుకునే ధోరణి నుంచి ప్రజలు బయటకు రావాలి. సైన్స్‌ను నమ్మాలి, మూఢనమ్మకాలను వదిలేయాలి.

**విజన్ ఆంధ్ర హెచ్చరిక:**

మీ నమ్మకాన్ని మేము తప్పుపట్టడం లేదు. దిష్టి తీయండి, కానీ రోడ్లపై కాదు. మీ ఇంటి ఆవరణలో తీసుకోండి. మీ మూఢనమ్మకం ఇంకొకరి ప్రాణాలకు, మీ ప్రాణాలకు ముప్పు కాకూడదు. నిమ్మకాయకు భయపడే కంటే, ట్రాఫిక్ రూల్స్‌కు భయపడడం నేర్చుకోండి.

## చిరగని, భద్రపరిచే బేస్ మీసేవ సర్టిఫికెట్ల ఆవిష్కరణ

ఏజెన్సీలు, సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ స్టేషనరీలో ప్రత్యేకంగా రూపొందించిన, చిరగని మరియు నీటి నిరోధక కాగితం ఉంటుంది. ఇందులో 15 అధునాతన భద్రతా ఫీచర్లు పొందుపరచబడి, మెరుగైన రక్షణ, మన్నిక మరియు ప్రామాణికతను అందిస్తాయి. దీని మెరుగైన మెటీరియల్ నాణ్యత, సాధారణ వాడకం మరియు నిల్వ పరిస్థితులలో దీర్ఘకాలిక నిల్వ కోసం లామినేషన్ అవసరాన్ని తగ్గించి, పౌరులు తమ ముఖ్యమైన సర్టిఫికెట్లను ఎక్కువ కాలం పాటు భద్రపరచుకోవడానికి సహాయపడుతుంది. ఇది పౌరులకు మరింత సౌకర్యాన్ని కల్పిస్తూ, ప్రభుత్వం జారీ చేసిన ముఖ్యమైన పత్రాల మన్నిక మరియు నాణ్యతను కాపాడటానికి సహాయపడుతుంది. ఈ సందర్భంగా, గౌరవనీయ ఐటీ మంత్రి గారు అప్‌గ్రేడ్ చేయబడిన మీసేవ స్టేషనరీ యొక్క ప్రత్యేక లక్షణాలు, విశిష్టత మరియు ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్లు విలువైన పత్రాలని, పౌరులు తమ జీవితాంతం వివిధ వ్యక్తిగత, విద్యా, చట్టపరమైన మరియు అధికారిక అవసరాల కోసం వీటిపై ఆధారపడతారని ఆయన నొక్కి చెప్పారు. అందువల్ల, వాటి భద్రత, ప్రామాణికత మరియు మన్నికను నిర్ధారించడం అత్యంత ముఖ్యం. అనేక భద్రతా లక్షణాలతో ప్రత్యేకంగా రూపొందించిన, చిరగని కాగితాన్ని ప్రవేశపెట్టడం అనేది మీసేవ సర్టిఫికెట్ల నాణ్యత మరియు రక్షణలో ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుందని ఆయన ఇంకా పేర్కొన్నారు. ఈ మెరుగైన స్టేషనరీ, పౌరులు తమ ముఖ్యమైన పత్రాలను ఎక్కువ కాలం పాటు భద్రపరచుకోవడానికి సహాయపడటంతో పాటు, మీసేవ ద్వారా జారీ చేయబడిన సర్టిఫికెట్ల ప్రామాణికత మరియు విశ్వసనీయతపై మరింత నమ్మకాన్ని అందిస్తుంది. పౌరుల సౌకర్యాన్ని పెంచే, పత్రాల భద్రతను పటిష్టం చేసే మరియు ప్రభుత్వ సేవల మొత్తం నాణ్యతను మెరుగుపరిచే వినూత్న చర్యల ద్వారా ప్రజా సేవల పంపిణీ వ్యవస్థలను నిరంతరం ఉన్నతీకరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గారు నొక్కి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వపు ప్రధాన పౌర-కేంద్రీకృత సేవా కార్యక్రమమైన మీసేవ, తన విస్తృతమైన మీసేవ కేంద్రాల నెట్‌వర్క్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అనేక రకాల ప్రభుత్వ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. 2011 నుండి మీసేవ సర్టిఫికెట్ల ముద్రణ మరియు జారీ కోసం సెక్యూర్డ్ బేస్ స్టేషనరీని ఉపయోగిస్తున్నారు మరియు ఇది సర్టిఫికెట్ జారీ ప్రక్రియలో ఒక అంతర్భాగంగా మారింది. జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు మరియు ప్రభుత్వం జారీ చేసిన ఇతర రికార్డుల వంటి ముఖ్యమైన పత్రాలను చాలా సంవత్సరాల పాటు లేదా ఒక పౌరుని జీవితకాలం మొత్తం భద్రపరచవలసి ఉంటుందనే విషయాన్ని గుర్తించి, అధిక భౌతిక బలం, మన్నిక మరియు భద్రత కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి ప్రభుత్వం ఈ నవీకరించిన స్టేషనరీని ప్రవేశపెట్టింది.

**మెరుగైన రక్షణ కోసం 15 అధునాతన భద్రతా ఫీచర్లు.**

నవీకరించిన మీసేవ స్టేషనరీలో 15 అధునాతన భద్రతా ఫీచర్లు పొందుపరచబడ్డాయి. ఇవి పత్రాల రక్షణను బలోపేతం చేయడానికి, ప్రామాణికతను పెంపొందించడానికి, మరియు నకిలీ, అనధికారిక నకలును నిరోధించడానికి రూపొందించబడ్డాయి. భద్రతా కారణాల దృష్ట్యా, ఆయా ఫీచర్ల వివరాలు వెల్లడించడం లేదు. మెరుగైన భద్రతతో పాటు, ప్రత్యేకంగా రూపొందించిన, చిరగని మరియు జలనిరోధక కాగితం, రోజూ వాడటం, మడవడం మరియు నిల్వ చేయడం వల్ల కలిగే నష్టాన్ని మరింత సమర్థవంతంగా నిరోధిస్తుంది. ఈ మెరుగుదలలు పౌరులు తమ ముఖ్యమైన సర్టిఫికెట్లను ఎక్కువ కాలం పాటు మంచి స్థితిలో ఉంచుకోవడానికి సహాయపడతాయి.

## అంబులెన్స్‌కు తప్పని తిప్పలు

మంగళవారం చోటుచేసుకున్న ఒక ఘటనే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. చింతలకుంటి అంబర్‌పేట ప్రాంతం నుంచి హార్ట్ ఎటాక్ వచ్చిన ఒక పేషెంట్‌ను అత్యవసరంగా ఆసుపత్రికి తరలిస్తుండగా రోడ్డుపై తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అంబులెన్స్ డ్రైవర్ తెగ సైరన్ మోగిస్తున్నా, ముందు ఉన్న వాహనాలు కనీసం పక్కకు జరగలేదు. దాదాపు అరగంట సేపు రోడ్డు మధ్యలోనే అంబులెన్స్ నిలిచిపోయింది. వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కూడా దారి దొరకని పరిస్థితి. ఆ అరగంటలో పేషెంట్ పరిస్థితి మరింత విషమించింది. ఇది ఒక్క ఘటన కాదు, హైదరాబాద్‌లో ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ఇదే పరిస్థితి పునరావృతం అవుతోంది.
అసలు ట్రాఫిక్ నియంత్రణ ఏమైంది?
అంబులెన్స్‌కు దారి ఇవ్వాలనే కనీస ఇంగితజ్ఞానం ప్రజల్లో ఎందుకు కొరవడింది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మంత్రులు, ముఖ్యమంత్రులు వస్తున్నారంటే మాత్రం నిమిషాల్లో రోడ్లు ఖాళీ చేస్తారు, ట్రాఫిక్‌ను ఆపేస్తారు, గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తారు. మరి సామాన్య ప్రజల ప్రాణాలు పోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? కేవలం వీవీఐపీలకే రోడ్డు నియమ నిబంధనలు వర్తిస్తాయా? అని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఆసుపత్రులకు ఎమర్జెన్సీగా పేషెంట్లను తీసుకొచ్చే అంబులెన్స్ డ్రైవర్లు కూడా ఇదే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌లోకి ఎంటర్ అయ్యామంటే చాలు చుక్కలు కనిపిస్తున్నాయని, గంటల కొద్దీ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నామని వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆసుపత్రికి చేరేలోపే పేషెంట్ ప్రాణాలు కోల్పోతున్నారని, దారి ఇవ్వని వాహనదారుల తీరే దానికి కారణమని కన్నీరుమున్నీరవుతున్నారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే తప్పనిసరిగా దారి ఇవ్వాలని కఠినమైన రూల్స్ ప్రభుత్వం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. దారి ఇవ్వని వారిపై భారీ జరిమానాలు విధించాలని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇతర దేశాల్లో అంబులెన్స్ వస్తే అన్ని వాహనాలు ఆటోమేటిక్‌గా పక్కకు తప్పుకుంటాయని, మన దేశంలో కూడా అలాంటి సంస్కృతి రావాలని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించాలి. ట్రాఫిక్ పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. అంబులెన్స్‌కు దారి ఇవ్వడం అనేది రూల్ కాదు, అది ఒక బాధ్యత, మానవత్వం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. లేకపోతే రాజధాని నగరంలో ట్రాఫిక్‌లోనే ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది.

**విజన్ ఆంధ్ర విజ్ఞప్తి:**

సైరన్ వినిపిస్తే దయచేసి పక్కకు జరగండి. మీరు ఇచ్చే ఒక్క దారి ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది.

## తెలంగాణ సాహిత్య అకాడెమీలో ఏం జరుగుతోంది?

మారింది. అకాడెమీకి పూర్తి స్థాయి కార్యనిర్వహణాధికారిగా ఉన్న సాహిత్య అకాడెమీ కార్యదర్శి తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు పాతరేసి, గడువు దాటినా కుర్చీని వదలకుండా, అకాడెమీలోనే మకాం వేసిన తీరు ఇప్పుడు సాహిత్య వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. సర్వీసు మొత్తం డిప్యుటేషన్ పైనే గడిపిన అధికారి, ఇప్పుడు అకాడెమీని తన సొంత జాగీరుగా మార్చుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.
జీవోల గందరగోళం – నిబంధనలకు తూట్లు:
ఈ వ్యవహారం మొత్తం జీవోల గందరగోళంగా మారింది. ప్రభుత్వం 24 నవంబర్ 2022న అకాడెమీ కార్యదర్శిగా సదరు అధికారిని నియమిస్తూ నాటి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ గ్రామీణ ఉపాధిశాఖ ప్రధాన కార్యదర్శి జీ.వో.ఆర్.టీ. 278 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికి ఆయన ప్రాథమికంగా ఎం.పి.డి.ఓ గా ఉంటూ తెలంగాణ రాష్ట్ర బి.సి. స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా డిప్యుటేషన్ పై పని చేశారు. ఇక్కడే అసలు విచిత్రం మొదలైంది. బి.సి. స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా కొనసాగుతున్న అధికారిని సాహిత్య అకాడెమీ కార్యదర్శిగా నియమిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు ఇవ్వడం ఏంటి? డిప్యుటేషన్ ఆన్ ఫారెన్ సర్వీసు నియమావళిలోని నిబంధనలను పాటించకుండా సడలింపు ఇవ్వడం ఏంటి? అని సర్వీసు నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఒక శాఖ పరిధిలో పనిచేస్తున్న వారికి వేరొక శాఖలో పని చేయమని మరో శాఖ ఉత్తర్వులు జారీ చేయడం, ఇంకో శాఖ రిలీవ్ చేయడం నిజంగా విచిత్రమైన పరిస్థితి. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. పంచాయతీరాజ్ శాఖ నియామకపు ఉత్తర్వులు జారీ చేయగా, 6 డిసెంబర్ 2022న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అధికారిని రిలీవ్ చేస్తూ జీ.వో.ఆర్.టీ. 200 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ నుంచి రిలీవ్ అయ్యే సమయానికి అధికారి చేతిలో ఏకంగా నాలుగు పోస్టులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర వడ్డెర సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ కి మేనేజింగ్ డైరెక్టర్ గా, తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ కి పూర్తి అదనపు బాధ్యతలపై మేనేజింగ్ డైరెక్టర్ గా, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి శాలివాహన సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ కి మేనేజింగ్ డైరెక్టర్ గా మరియు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ కి జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించారు. ఒక్క వ్యక్తి చేతిలో ఇన్ని కీలక బాధ్యతలు ఉండటం, మళ్ళీ అకాడెమీకి వెళ్లడం వెనుక ఎవరి హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
మూడేళ్లు దాటినా కుర్చీ ఖాళీ చేయని వైనం – మాతృశాఖ ఆదేశాలను బేఖాతరు:
6 డిసెంబర్ 2022న రిలీవ్ అయిన సదరు అధికారి నాటి నుంచి నేటి వరకు అంటే దాదాపు మూడేళ్లుగా తెలంగాణ సాహిత్య అకాడెమీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. నిబంధనల ప్రకారం ఫారెన్ సర్వీసులో మూడేళ్లు పూర్తయ్యాక తిరిగి మాతృశాఖ అయిన పంచాయతీరాజ్ శాఖలో రిపోర్ట్ చేయాలి. కానీ అధికారి మాత్రం కుర్చీ ఖాళీ చేయడం లేదు. ఫారెన్ సర్వీసులో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తదుపరి కొనసాగింపు కోసం ప్రతి సంవత్సరం సంబంధిత మాతృశాఖ ద్వారా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఈ నిబంధన కూడా పాటించలేదని తెలుస్తోంది. 2024 నవంబరులో అకాడెమీ నుండి రిలీవ్ కావాలని సంబంధిత మాతృశాఖ ఆదేశాలు ఇచ్చినా అధికారి ఇక్కడి నుంచి వెళ్లలేదని, ఉన్నతాధికారుల అండదండలతో అక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వీసు మొత్తం డిప్యుటేషన్ల పైనే గడిపిన అధికారి, మాతృశాఖకు వెళితే ఎం.పి.డి.ఓ గా పని చేయాల్సి వస్తుందనే భయంతోనే అకాడెమీలో మకాం వేశారా? అనే చర్చ జరుగుతోంది.
ఒంటెద్దు పోకడలు – ప్రభుత్వానికి తెలియకుండానే అవార్డుల ప్రకటన:
ఇటీవలి కాలంలో అకాడెమీ కార్యదర్శి తన సొంత నిర్ణయాలతో, ఒంటెద్దు పోకడలకు పోవడం వివాదాస్పదంగా మారుతోంది. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకోకుండానే, కనీసం సాంస్కృతిక శాఖ మంత్రి లేదా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనుమతి లేకుండానే వివిధ సాహిత్య ప్రక్రియల్లో కృషి చేసిన వారిని ఎంపిక చేసి సాహిత్య అకాడెమీ అవార్డులు ప్రదానం చేస్తుందంటూ కార్యదర్శి హోదాలో ప్రెస్ నోట్ ద్వారా ప్రకటించడం సంచలనం రేపింది. ఆ విషయాన్ని అన్ని పత్రికలు ప్రచురించడంతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఈ విషయంలో సంబంధిత శాఖామంత్రి దృష్టికి తీసుకువెళ్లారా? లేక సొంత నిర్ణయంగా ప్రకటించారా? అన్న అనుమానాలకు తావిస్తోంది. అవార్డుల ఎంపిక కమిటీ వేశారా? నిబంధనలు పాటించారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.
కవులు, రచయితలకు అవమానం – దూరమవుతున్న సాహితీవేత్తలు:
కవులు, కళాకారులు, సాహిత్యకారులకు ఆత్మాభిమానం ఎక్కువ. అకాడెమీ ప్రారంభించిన రోజుల్లో తెలంగాణలోని కవులు, సాహిత్యకారులు అందరూ అకాడెమీ మాది అన్న భావనతో నిత్యం వస్తూ పోతూ కళకళలాడేది. అలాంటి అకాడెమీలో దాదాపు మూడు సంవత్సరాలుగా చైర్మన్ లేకపోవడం ఒక కారణమైతే, అకాడెమీలో ఉన్న అధికారి గతంలో మాదిరిగా కాకుండా అకాడెమీకి వచ్చిన కవులను, రచయితలను చిన్నచూపు చూడడం, అవమానంగా చూడడం వల్ల కవులు దూరమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకరోజు కార్యక్రమానికి ఇచ్చే డబ్బుల విషయంలో తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. కొందరికి సంస్థ లేకున్నా, కార్యక్రమం నిర్వహించకున్నా చెక్కులు ఇస్తుండగా, మరికొందరు నిజంగా కార్యక్రమాలు నిర్వహించి చెక్కు కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే సంస్థ ఉంటేనే చెక్కు ఇస్తానని, రిజిస్ట్రేషన్ చూపించాలని ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనివెనుక ఆర్థిక లావాదేవీల అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒక మహిళా రచయిత్రి సదరు అధికారిని కలవడానికి వెళితే అనుమతి లేకుండా తన చాంబర్లోకి ఎలా వస్తారని అవమానిస్తే ఆమె కంటనీరు పెట్టుకుని బయటకు వచ్చిన విషయం సాహిత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. మరికొందరు ప్రొఫెసర్లు, రచయితలు అకాడెమీకి వెళ్లి అధికారిని కలవాలంటే ఇష్టపడడం లేదు. సంస్థలు తాము నిర్వహించే కార్యక్రమానికి ఎవరిని అతిథిగా పిలవాలో కూడా తానే నిర్ణయించి, తనకు ఇష్టం లేని వారిని పిలిస్తే ఆ కార్యక్రమానికి వారినుండే డబ్బులు తీసుకోవాలని నిర్మొహమాటంగా చెబుతున్నట్లు తెలుస్తోంది. పుస్తక ప్రచురణలో కూడా తన ఇష్టానుసారంగా నడుచుకుంటూ, తనకు కావాల్సిన వారి పుస్తకాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చర్చ జరుగుతోంది.
కొసమెరుపు – మళ్ళీ పొడిగింపు కోసం ప్రయత్నాలు:
సాహిత్య అకాడెమీ కార్యదర్శిగా తనను తిరిగి కొనసాగించాలని సాంస్కృతిక శాఖ ఉన్నతాధికారులకు సదరు అధికారి దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. అసలు గతంలో ఈ అధికారిని నియమిస్తూ భాషా సాంస్కృతిక శాఖ ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నాయా? లేవా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులతో సాంస్కృతిక శాఖలో ఎలా కొనసాగుతున్నారనేది అంతుచిక్కని ప్రశ్న. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, సాంస్కృతిక శాఖ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వెంటనే దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అధికారిని వెంటనే మాతృశాఖకు పంపించి, అకాడెమీకి పూర్తి స్థాయి అర్హత కలిగిన, సాహిత్యంపై మమకారం ఉన్న అధికారిని నియమించి, ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ సాహిత్య అకాడెమీ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని సాహిత్యవేత్తలు, కవులు, రచయితలు వేడుకుంటున్నారు.

## ఓటములకు ఓటర్ల జాబితా కారణమా?

సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. "గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు" అని ఆయన గుర్తుచేశారు. "రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా? మీరు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు అధికారంలో ఉన్న కీలక ప్రాంతంలో 41 ఏళ్లుగా గెలవలేకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది" అని అమిత్ షా ఎత్తి చూపారు. ఢిల్లీలో వివిధ పార్టీల కార్యకర్తలను, జనాలను పోగేసినంత మాత్రాన దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేరని ఆయన హితవు పలికారు. "దేశ ప్రజల వాస్తవ గొంతుక పొలాల్లో, గ్రామాల్లో, మారుమూల కొండలు, అడవులు, నదీ తీరాల్లో ఉంది. మీకు అక్కడి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో ప్రజలు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రతికూల రాజకీయాలు మానుకుని ప్రజలతో మమేకం కావాలి" అని ఆయన సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ, ఆయన మిత్రపక్షాలకు బీజేపీ-ఎన్డీయే కూటమి మరో భారీ ఓటమిని రుచి చూపిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.. కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!

చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా లేదా ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది.

**ఏడీఆర్ అభ్యంతరాలేంటి?**

సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్‌లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది.
ఎన్నికల సంఘం అధికారాలపైనా మరో పిటిషన్
ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరఫున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణాధికారాలు ఎన్నికల సంఘం అనే సంస్థకు ఉంటాయని పిటిషనర్ వాదించారు. ఈ అధికారాలను సీఈసీ ఒక్కరే వినియోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపైనా సుప్రీంకోర్టు స్పందన కోరింది.

**సీఈసీ నియామక చట్టంపైనా భేదాభిప్రాయం**

2023 చట్టంలో సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై నా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. సెప్టెంబర్ 23న ఈ అంశంపై విచారణ జరిపిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడగా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఇందులో రాజ్యాంగపరమైన కీలక ప్రశ్నలు ఉన్నాయని పేర్కొని విస్తృత ధర్మాసనానికి పంపాలని సూచించారు. దీంతో ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా వద్దా అనే విషయాన్ని పరిశీలించేందుకు కేసు పత్రాలను సీజేఐ సూర్యకాంత్ ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తులు ఆదేశించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 2023 చట్టం ప్రకారం, నియామక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారు. అంతకుముందు, 2023 మార్చిలో అనూప్ బరణ్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఏర్పాటులో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలని పేర్కొంది. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన న్యాయపరమైన రక్షణ, వారి అధికారాల వినియోగం, నియామక విధానం వంటి అంశాలు ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. ఈ పిటిషన్లపై వెలువడే తీర్పులు ఎన్నికల సంఘం స్వతంత్రత, జవాబుదారీతనానికి సంబంధించిన చర్చలో కీలకంగా మారనున్నాయి.

# సంపాదకీయం

## రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, 2027 ముప్పు

ప్రకృతి ప్రకోపించినప్పుడు ఏ ప్రభుత్వమైనా, ఎంతటి బలమైన వ్యవస్థ అయినా ఒక్కసారిగా కుదేలవుతుంది. అందులోనూ ఎల్ నినో వంటి వాతావరణ విపత్తులు పాలకులకు నిద్రలేకుండా చేసే అత్యంత క్లిష్టమైన సవాళ్లు. భూగోళం వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ అనూహ్య వాతావరణ మార్పులు నేరుగా దేశ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాలను ఛిన్నాభిన్నం చేస్తాయి. నీరు అనేది లేకపోతే మానవ జీవనమే మూగబోతుంది. తాగునీరు కరవైతే జనజీవనం అస్తవ్యస్తమవుతుంది, సాగునీరు అందకపోతే అన్నదాత కన్నీరుమున్నీరవుతాడు. ఇటు తాగు, సాగు నీటి కొరత ఏర్పడితే జల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా పడిపోయి కరెంట్ కోతలు మొదలవుతాయి. తద్వారా పారిశ్రామిక ఉత్పాదకత దెబ్బతిని, నిత్యావసరాల ధరలు చుక్కలను తాకుతాయి. ఇదొక దుర్భిక్షపు విషవలయం.ప్రస్తుతం దేశాన్ని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలను కమ్ముకువస్తున్న ముప్పు కేవలం సాధారణ ఎల్ నినో కాదు. అంతకంటే ఎన్నో రెట్లు భీకరమైన సూపర్ ఎల్ నినో . రుతుపవనాలు చేతులెత్తేయడంతో ఈసార వర్షపాతం అంతంతమాత్రంగానే నమోదైంది. జలాశయాలు సగం కూడా నిండని దుస్థితిలో, ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటిని వచ్చే ఏడాది జూన్ వరకు తీవ్రమైన పొదుపుతో, అత్యంత అప్రమత్తంగా వాడుకోవాల్సిన కత్తిమీద సాములాంటి పరిస్థితి ఏర్పడింది. జలాశయాల్లో నీటి మట్టాలు అడుగంటిపోతున్న ఈ తరుణంలో పాలకులకు ఇది మునుపెన్నడూ లేని విధంగా అగ్నిపరీక్షగా మారింది.ఈ కరవు పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ప్రజల్లో తీవ్రమైన అసహనం, ఆగ్రహం వ్యక్తమవడం సహజం. తాగునీరు అందక, విద్యుత్ కోట్లు పెరిగి, పంటలు ఎండిపోతున్న సమయాల్లో సగటు జీవి అగ్గిమీద గుగ్గిలమౌతాడు. ఈ సహజమైన ప్రజా అసహనాన్ని, నిరాశను పాలకులపై తిరుగుబాటుగా మలచడానికి, రాజకీయ లబ్ధి పొందడానికి ప్రతిపక్షాలు ఎప్పుడూ కాచుకుని కూర్చుంటాయి. ప్రభుత్వంపై బురదజల్లేందుకు, ప్రజలను రెచ్చగొట్టేందుకు ఇదే అదనుగా భావిస్తాయి. అయితే, రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొంటూ కేవలం పోలీసు బలంతోనో, ప్రకటనలతోనో ఈ విపత్తును నియంత్రించడం ఏ ప్రభుత్వానికైనా సాధ్యం కాదు.మరి ఈ పెనుముప్పు నుంచి గట్టెక్కాలంటే ప్రభుత్వాలు చేయాల్సింది ఏమిటి? ముందుగా పారదర్శకతతో కూడిన వాస్తవాలను ప్రజల ముందుంచాలి. ఉన్న నీటి వనరులు, విద్యుత్ లభ్యతపై ప్రతి పౌరుడికి ముందస్తు అవగాహన కల్పించాలి. నీటిని, కరెంటును ఏ విధంగా పొదుపుగా వాడుకోవాలో వివరిస్తూ ఒక ప్రజా ఉద్యమంలాంటి ప్రచారాన్ని చేపట్టాలి. ఈ సూపర్ ఎల్ నినో విపత్తును కేవలం ప్రభుత్వ సమస్యగా కాకుండా, ఇది మనందరి ఉమ్మడి సంక్షోభం అనే భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి గృహం, ప్రతి రైతన్న, ప్రతి పారిశ్రామికవేత్త నీటి పొదుపులో భాగస్వామ్యులుగా మారేలా విప్లవాత్మకమైన మార్గదర్శకాలను అమలు చేయాలి.ప్రజలను ఈ విపత్తు నిర్వహణలో భాగస్వామ్యం చేసినప్పుడే ప్రభుత్వాలపై భారం తప్పుతుంది, కాస్త రిలీఫ్ దొరుకుతుంది.పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన శక్తివంతమైన ఎల్ నినో ప్రభావం, విపరీతంగా వేడెక్కుతున్న సముద్రాలు రాబోయే కాలంలో ప్రపంచ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరికల ప్రకారం, ఈ సహజ వాతావరణ దృగ్విషయం డిసెంబర్‌లో శిఖరాగ్రానికి చేరుకుని 2027 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉంది. గ్రీన్‌హౌస్ ఉద్గారాల వల్ల పెరిగిన ఉష్ణోగ్రతలకు తోడు ఈ ఎల్ నినో ప్రభావం తోడవడంతో 2027 అత్యంత ఉష్ణోగ్రతలు నమోదయ్యే సంవత్సరంగా మారవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. మానవ కార్యకలాపాల వల్ల వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్‌హౌస్ ఉద్గారాలు భూమిని నిరంతరం వేడెక్కిస్తున్నాయి. దీనికి తోడు ఎల్ నినో కారణంగా సముద్రాల నుండి విడుదలయ్యే అదనపు వేడి వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తుంది. ఈ రెండు పరిణామాలు కలిసికట్టుగా పనిచేయడం వల్ల, రాబోయే 2027 సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యంత ఉష్ణోగ్రతలు నమోదయ్యే సంవత్సరంగా మారే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని ఉష్ణోగ్రతలలో వచ్చే మార్పుల వల్ల ఏర్పడే సహజ సిద్ధమైన వాతావరణ చక్రం. అయితే దీని ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా టెలికనెక్షన్ ప్రభావం చూపుతుంది.ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఆసియా–పసిఫిక్ ప్రాంతాల్లో తీవ్రమైన వర్షాభావం, కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. దక్షిణ అమెరికాలోని పశ్చిమ తీర ప్రాంతాలు పెరూ, ఈక్వెడార్ వంటి దేశాలు భారీ వర్షాలు, ఆకస్మిక వరదలను ఎదుర్కొనే అవకాశం ఉంది.వాతావరణంలో వచ్చే ఈ తీవ్రమైన మార్పులు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఆసియా, ఆస్ట్రేలియాలో వర్షపాతం తగ్గడం వల్ల గోధుమ, బియ్యం వంటి ప్రధాన పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సముద్ర జీవగోళం, ముఖ్యంగా పగడపు దిబ్బలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. విపత్కర పరిస్థితులను దాటవేయడంలో పాలకుల ముందుచూపు, ప్రజల సహకారం రెండు చక్రాలలా పనిచేస్తాయి. కనీవినీ ఎరుగని ఈ నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం ఇప్పుడే కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయిలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. లేదంటే, రాబోయే వేసవిలో ప్రజాగ్రహం తుఫానులా మారి ప్రభుత్వాల కొలువులను కూల్చడం తథ్యం. కాలం దాటిపోకముందే అప్రమత్తమై, ప్రతి చుక్క నీటిని భద్రపరిచే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు ప్రారంభించడమే పాలకుల ముందున్న ఏకైక కర్తవ్యం

## ఉపాధి హామీ పథకం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక

### 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీతో ఆర్థిక భరోసా

**గ్రాట్యుటీ మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన ప్రజా ప్రభుత్వం**

**మంత్రి సీతక్క చొరవతో 20 ఏళ్ల ఉద్యోగుల పోరాటానికి ఫలితం**

**రిటైర్మెంట్ సమయంలో కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీ**

**పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు కనీసం రూ.10 లక్షల వరకు ప్రయోజనం**

**విబిజిరాంజీ టిజెసి జిల్లా ప్రెసిడెంట్ నవీన్ హర్షం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర ): ఎఫ్‌టీఈల 20 ఏళ్ల కలను సాకారం చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగుల సంఘం అని విబిజిరాంజీ టిజెసి జిల్లా ప్రెసిడెంట్ నవీన్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పీకర్ కు ప్రత్యేక ధన్యవాదాలని ఉద్యోగ సంఘాలు తెలిపారని ఆయన స్పష్టం చేశారు. గ్రాట్యుటీ ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎఫ్టీఈలు అని ఆయన కొనియాడారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి మా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్నదే మాప్రభుత్వ సంకల్పమని మంత్రి సీతక్క ఉదహరించారు. ఠకష్టపడి పనిచేసిన ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత కల్పించడం మా బాధ్యత అని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాల భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర)ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను ఏర్పాటు చేసి, ఎంపిక చేసిన గ్రామాలలో చేపట్టిన భూముల రీసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా రీసర్వే పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.చిన్నచింతకుంట, కోయిలకొండ, హన్వాడ, జడ్చర్ల, మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్ అర్బన్, గండీడ్, మూసాపేట తదితర మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రతి మండలంలో డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో రెండు సర్వే బృందాలను ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో రీసర్వే ప్రారంభించే ముందు గ్రామసభలు నిర్వహించి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా రైతులకు, గ్రామ ప్రజలకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సహకారంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములు, గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం భూములకు సంబంధించిన రీసర్వే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు.జడ్చర్ల మండలంలోని ఖానాపూర్, అమ్మాపూర్, అడ్డాకల్ మండలంలోని హాజీపూర్, పొన్నకల్, మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని జమిస్తాపూర్, కోటకదిరతో పాటు మూసాపేట మండల పరిధిలో రీసర్వే పనులు ఆలస్యంగా జరుగుతున్నట్లు కలెక్టర్ గుర్తించారు. ఆయా గ్రామాల్లో పనులు మందకొడిగా సాగడానికి గల కారణాలను తహసీల్దార్లు, సర్వేయర్లు, గ్రామ



పాలన అధికారులను అడిగి తెలుసుకున్నారు. లైసెన్స్ సర్వేయర్లు, రోవర్ల కొరతతో పాటు ఇతర సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత మండల ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రోవర్ల కొరత ఉన్న మండలాలు జిల్లా సర్వే కార్యాలయం నుంచి అవసరమైన పరికరాలను సమకూర్చుకోవాలని తెలిపారు.రీసర్వే పనుల్లో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించి, పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎ. యాదగిరిని రీసర్వే పనుల నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, ఆర్డీఓ నవీన్, , జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి అశోక్, జిల్లా గృహనిర్మాణ శాఖ పి .డి ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్లు, సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల సర్టిఫికెట్లను పారదర్శకంగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( జన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల భర్తీ కోసం ఇటీవల వెలువడిన ప్రకటన ఆధారంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన మంగళవారం హనుమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లో గుండ్లసింగారం –3 కి సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్స్ ను అధికారులు పరిశీలిస్తుండగా ఆ ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు. కేఎల్ఎన్ రెడ్డి కాలనీ లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ను సందర్శించి దరఖాస్తు సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అభ్యర్థులసర్టిఫికెట్స్ పరిశీలనలో అధికారులు పారదర్శకత, నిబంధనల ప్రకారం అర్హత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో, జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ మాట్లాడుతూ.... 19 పోస్టులకు గాను 953దరఖాస్తులు వచ్చాయని నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలి

**కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి**

**వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి అన్నారు.వరంగల్ లో నిర్మాణంలో ఉన్న బస్ స్టేషన్ పనులను, వాటి పురోగతిని హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయితో కలిసి కుడా ఛైర్ పర్సన్ పరిశీలించారు. బస్ స్టేషన్ నిర్మాణ, అభివృద్ధి పనులకు సంబంధించిన మ్యాపును పరిశీలించారు. పనుల పురోగతిని గురించి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ బస్ స్టేషన్ త్వరగా పూర్తయ్యే విధంగా నిర్మాణ పనులు సాగాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేయడంలో భాగంగా అదనంగా మరింత మంది వర్కర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలమ్స్, స్లాబ్స్ రిటెయినింగ్ వాల్ పనులను ఏకకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కుడా ఈఈ భీమ్ రావు, డీఈ జలాలుద్దీన్, ఇతర అధికారులతో పాటు సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

### పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్

**బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియోలతో విస్తృత ప్రచారం కల్పించాలి**

**సూపర్ ఎల్‌నినో ప్రభావాలపై బతుకమ్మ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి**

**పర్యాటక అభివృద్ధి పనులను స్థానిక ఇంజినీరింగ్ శాఖలతో త్వరితగతిన పూర్తి చేయాలి**

**రెండు వారాల్లోగా పర్యాటక ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి**

**హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలి**

**ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించాలి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ వీసీ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణరో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రవాణా, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినోపై అవగాహన కల్పించాలి ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇందులో నాగర్‌కర్నూల్ జిల్లాకు 20, ఖమ్మం జిల్లాకు 12, జగిత్యాల జిల్లాకు 2 ప్రాజెక్టులను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రెండు వారాల్లోగా డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో చర్యలు కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎ. వాణీ ప్రసాద్ తెలిపారు.ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలలో ఇటువంటి ప్రాజెక్టులకు ఆసక్తి చూపే ప్రైవేట్ పెట్టుబడిదారులు ఉంటే, జిల్లా స్థాయిలో వారిని గుర్తించి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.నిధుల వనరులను పరిశీలించి పర్యాటక ప్రణాళిక రూపొందించాలిప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా స్వదేశ్ దర్శన్ పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాకు అనువైన ప్రాజెక్టులను గుర్తించి, నిధులు సమకూర్చుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు.ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని నియమించాలి రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు జిల్లాలకు పంపిన పర్యాటక ప్రాంతాల జాబితాను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించే చర్యలు జిల్లా స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ( ఇంచార్జి )శేషాద్రి, డి ఆర్డీ వో శ్రీను, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## జగనన్న కాలనీల లబ్ధిదారులకు బిగ్ అలర్ట్

అక్టోబరు 13 ఆంధ్రప్రదేశ్‌లోని జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు సంబంధించి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అతిముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన ప్లాట్లలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నారో లేదో ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకోవడం ఇష్టం లేని లబ్ధిదారులకు ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతాలలో స్థలాలు కేటాయించే అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఈ విషయంలో లబ్ధిదారుల స్పష్టమైన అభిప్రాయాన్ని సేకరించడానికి వారికి త్వరలోనే అధికారిక నోటీసులు పంపనున్నట్లు వెల్లడించారు

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొన్ని పాఠశాలలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ బి వి పి, కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ఎం ఈ ఓ, పరిధిలోని దేవేందర్ నగర్‌లో ఉన్న సోనీ స్కూల్, సంఘమిత్ర స్కూల్, శ్రీనివాస్ నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ తదితర పాఠశాలలు ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులపై అనవసరమైన ఒత్తిడిని తగ్గించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలు నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించిన పాఠశాలలపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, సంబంధిత ఎం ఈ ఓ, ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయా పాఠశాలలను స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను పాటించేలా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, అవసరమైన చోట నోటీసులు అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యా హక్కులు, సంక్షేమం మరియు మానసిక ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

## ఎన్ హెచ్ ఎం జేఏసీ కలెక్టర్ ఆఫీస్ ముందు నిరవధిక సమ్మె

### మూడు ప్రధాన డిమాండ్లతో దీక్ష చేస్తున్నరు. బడితల రమేష్



భూపాలపల్లి జిల్లా 13 (అక్టోబర్ ఆంధ్ర) ఈరోజు భూపాల్ పల్లి కలెక్టర్ ఆఫీస్ ముందు ఎన్ హెచ్ ఎం జేఏసీ స్టేట్ కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించబడుతుంది. ఈ ధర్నాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయడం. ఎవరికైనా ఒకరికి సమాన పనికి సమాన వేతనం. ఎవరైనా ఉద్యోగి మరణిస్తే వారికి 20 లక్షల ఎక్స్గ్రేషాతో పాటు ఇన్సూరెన్స్ మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రధాన డిమాండ్లతో ఈ ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. అధ్యక్షుడు బడితల రమేష్ మాట్లాడుతూ :- ప్రధానంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని మరియు ప్రతి సంవత్సరం ఐదు శాతం ఇంక్రిమెంటు మరియు 8% ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతం నివ్వాలని, ఎవరైనా ఉద్యోగి మరణించినట్లయితే ఆ కుటుంబానికి 20 లక్షల ఇసుకవేషియా తో పాటు ఇన్సూరెన్స్ , కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈ హెచ్ ఎస్ ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, పనిచేసిన ఉద్యోగులందరికీ ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న తొమ్మిది నెలల పియాసి మరియు ఏరియల్ తక్షణమే విడుదల చేయాలని. జీవో నెంబర్ 60ని మరియు 1195 ప్రకారం తక్షణమే పెంచిన వేతనాలు చెల్లించాలని, మహిళా సిబ్బందికి కేడర్ తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రస్తుత సెలవులు మంజూరు చేయాలని అన్నారు, ఇప్పుడే స్టార్ట్ అయింది అన్న అవుట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ స్టేట్ హెల్త్ సొసైటీ లోనే కొనసాగించి వారిని ఎస్ పి ఎ ఆర్ ఎస్ హెచ్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పాల్గొన్నవారు జనరల్ సెక్రెటరీ నల్ల మధుబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎతీ జగదీష్ కన్నా, వెంకటేష్, ప్రవీణ్ కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ వాణి, ఏఎన్ఎం పార్వతి, స్టాఫ్ నర్స్ కాంచన గంగ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ

దహేగం, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామంలో దసరా నవరాత్రులు, ఆడపడుచుల బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని గ్రామ సర్పంచ్ నాయికిని సత్యనారాయణ వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గ్రామంలోని వీధుల్లో దీపాలు లేని ప్రాంతాలను గుర్తించి కొత్తగా దీపాలను ఏర్పాటు చేయించారు. అలాగే విద్యుత్ వైర్లు లేని చోట వైర్లను అమర్చడంతో పాటు అవసరమైన చోట వైర్లను సరిచేయించారు. పండుగల సందర్భంగా ఆడపడుచులు బతుకమ్మ ఆడుకునేందుకు, మహిళలు రాత్రివేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలోని వీధులన్నీ



వెలుగులతో నిండేలా ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. పండుగల వేళ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను కాలనీవాసులు టీపీసీసీ వైస్-ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీవాసుల సమస్యను పరిష్కరించేందుకు బండి రమేష్ సంబంధిత అధికారులతో మాట్లాడి, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఈరోజు డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయిపనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని, కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యను అధికారుల సహకారంతో పరిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కిల్లారు శ్రీనివాస బాబు, కాలనీ ప్రెసిడెంట్ తాకినేని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వినోద్ కుమార్, రామారావు, కోటారి వెంకట్, కొల్లి సత్యనారాయణ, సురేష్, రాంబాబు, రాజు, వెంకటేష్, జానారెడ్డి, చక్రధర్, అలాగే కాలనీవాసులు చలపతి, రాజు, రవీంద్ర, వర్మ, చందులి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ అధికారులు డీజీఎం త్రినేత్ర రావు, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ మమత, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీఎల్‌లో చేరో ఆర్చర్స్ ఘన విజయం




హైదరాబాద్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)లో చేరో ఆర్చర్స్ 6-0తో కాకతీయ నైట్స్‌ను ఓడించింది. కెప్టెన్ అతాను దాస్, డెన్మార్క్‌కు చెందిన మథియాస్ ఫుల్లర్టన్, కేసీ కాఫ్‌హోల్డ్ రాణించగా, ఫుల్లర్టన్ ఆరు బాణాలతో 59 పాయింట్లు సాధించాడు. కాకతీయ నైట్స్ తరఫున శివశంకర్ ల్యాండ్‌కర్, వెన్నం జ్యోతి సురేఖ ఆకట్టుకున్నారు. నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో చేరో ముందంజలో ఉండగా, కాకతీయ రెండు విజయాలు, రెండు ఓటములు నమోదు చేసింది.

# మద్యం మత్తులో ఆటో డ్రైవర్ బీభత్సం

**కారును ఢీకొట్టి ధ్వంసం**
**లైసెన్సు,వాహన పత్రాలు లేకుండా డ్రైవింగ్..**
**డ్రైవర్,యజమానిపై కేసు నమోదు,ఆటో సీజ్**
**క్షణిక నిర్లక్ష్యంతో ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం..**
**వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలి**
**మేడిపల్లి ఇన్స్పెక్టర్ డి జలేందర్ రెడ్డి**

బోడుప్పల్,అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : మద్యం మత్తులో స్టీరింగ్ పట్టడం అంటే మన ప్రాణాలతో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టడమే. క్షణిక నిర్లక్ష్యం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపే ప్రమాదం ఉందనే విషయాన్ని ప్రతి వాహనదారుడు గుర్తించాలి. మద్యం మత్తులో, డ్రైవింగ్ లైసెన్సు, సంబంధిత వాహన పత్రాలు లేకుండా ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి కారును ఢీకొట్టిన ఘటనలో మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేశారు. ఈ ఘటన వాహనదారులకు మరోసారి రోడ్డు భద్రతపై ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందిసిగ్నల్ వద్ద ఆగి ఉండగా ఢీకొట్టిన ఆటోపోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌లోని స్వరూప్‌నగర్ కాలనీకి చెందిన పాగుల అజయ్‌రెడ్డి (30) ఈ నెల 11వ




తేదీ సాయంత్రం 7.20 గంటల సమయంలో ఎల్బీనగర్ నుంచి తన కారులో ఇంటికి వెళ్తున్నారు. మార్గమధ్యంలో రిషి స్కూల్ సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద కుడివైపు వెళ్లేందుకు సిగ్నల్ లైట్ వేసి వేచి చూస్తుండగా, ఎదురుగా వచ్చిన ఆటో వేగంగా వచ్చి ఆయన కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు హెడ్‌లైట్, బంపర్ పూర్తిగా ధ్వంసమైనట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్రైవర్, యజమానిపై కేసు.. ఆటో సీజ్‌బాధితుడి ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ ఎస్. రాము మద్యం మత్తులో, డ్రైవింగ్ లైసెన్సు, సంబంధిత వాహన పత్రాలు లేకుండా ఆటోను నడిపినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో మేడిపల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 1451/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), మోటారు వాహనాల చట్టంలోని వివిధ సెక్షన్ల ప్రకారం డ్రైవర్ ఎస్. రాము, ఆటో యజమాని కె. భీమ్‌రాజ్‌పై కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన ఆటోను స్వాధీనం చేసుకున్నారు.ద్యం మత్తులో దురుసు ప్రవర్తనతో మరో కేసుఆటోలో వెనుక కూర్చున్న ఆర్. కృష్ణ మద్యం మత్తులో ఫిర్యాదుదారుడితో దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు రావడంతో అతనిపై కూడా పెట్టీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వాహనదారుల్లో మార్పు రావాలి.. రోడ్డు భద్రతే లక్ష్యంమద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే బాధ్యతారాహిత్యమైన చర్య. వాహనం నడిపే ముందు డ్రైవింగ్ లైసెన్సు, అవసరమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని మేడిపల్లి ఇన్స్పెక్టర్ డి జలేందర్ రెడ్డి తెలిపారు. వేగ నియంత్రణ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించాలి. ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపపడటం కంటే, ప్రమాదం జరగకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యం. "మద్యం తాగితే వాహనం నడపవద్దు.. మీ కుటుంబం కోసం, ఎదుటివారి కుటుంబం కోసం సురక్షితంగా ప్రయాణించండి" అనే సందేశాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా కలిగి ఉండాలని తెలిపారు.

## జనాభా గణనలో పాటించవలసిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13:( విజన్ ఆంధ్ర)జనాభా గణన ఫేజ్ 2 లో భాగంగా కార్యక్రమ నిర్వహణలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గురవయ్య లతో కలిసి జనాభా గణన ఫేజ్ 2 లో భాగంగా జిల్లా, డివిజన్ స్థాయి చార్జ్ అధికారులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన ప్రక్రియలు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు చెప్పిన ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2వ విడత లో చేపట్టే జన గణన కార్యక్రమాన్ని సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఉషన్న, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి వెంకటేశ్వర్, చార్జ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: (విజన్ ఆంధ్ర)257వ ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. సిర్పూర్--కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 257వ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా వివిధ రకాల వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు కంటి వైద్య శిబిరంలో ఓ పి డి, కంటి పరీక్షలు, 17 నుండి 22వ తేదీ వరకు శస్త్రచికిత్సలు 22 నుండి 27వ తేదీ వరకు చెవి వైద్య శిబిరంలో ఓ పి డి, పరీక్షలు, 23 నుండి 28వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు28 నుండి 31వ తేదీ వరకు ఆర్థోపెడిక్ శిబిరంలో ఓ పి డి, పరీక్షలు, 29 నుండి నవంబర్ 1వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు ఈనెల 28 నుండి 31 వ తేదీ వరకు ప్లాస్టిక్ సర్జరీ శిరీరంలో చీలిక పెదవులు, కాలిన గాయాల తర్వాత ఏర్పడే సంకోచాలకు సంబంధించిన వైద్య పరీక్షలు, 29 నుండి నవంబర్ 1వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు నవంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు దంత వైద్య శిబిరంలో పరీక్షలు, వైద్య సేవలుఈ నెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు మహిళల గర్భాశయ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, పి.ఎ.పి. స్మియర్ స్క్రీనింగ్ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాల గురించి తెలుసుకొని, సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు నిర్ణీత తేదీలలో ఆధార్ కార్డు / ఇతర గుర్తింపు కార్డులతో వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలను వినియోగించుకోవాలని, ఆసుపత్రిలో చేరిన రోగులతో పాటు ఒక వ్యక్తిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 7039673973 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## అధునాతన న్యూరో రోబోటిక్ వ్యవస్థ ప్రారంభం




హైదరాబాద్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లోని కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో రోసా వన్ బ్రెయిన్ న్యూరో రోబోటిక్ సిస్టమ్‌ను ప్రారంభించినట్లు ఆసుపత్రి వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ గురు ఎన్.రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసుపత్రిలో 500 రోబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తయిన సందర్భంగా జిఈ రూపొందించిన సిగ్న హీరో 3.0టి బ్రెయిన్ ఎంఆర్ఐ వ్యవస్థను కూడా ఆవిష్కరించినట్లు తెలిపారు. రోసా వన్ బ్రెయిన్ మెదడు శస్త్రచికిత్సల్లో పరికరాలను ఖచ్చితంగా నిర్దేశించేందుకు, 3టి ఎంఆర్ఐ మెదడు వ్యాధులను అధిక స్పష్టతతో గుర్తించేందుకు సహాయ పడతాయని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూరోసర్జన్లు డాక్టర్ హృషికేశ్ సర్కార్, డాక్టర్ శివానంద్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ రేడియాలజిస్ట్, ఐఆర్ఐఏ తెలంగాణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.సుధీర్ పాల్గొన్నారు.

# జిల్లాగా ఏర్పాడినా ఒరిగిందేమీ లేదు

### -తెలంగాణ ఉద్యమ నాయకులు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్



వికారాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర): నూతనంగా వికారాబాద్ జిల్లాగా ఏర్పాటు జరిగినా ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని తెలంగాణ ఉద్యమ నాయకులు, బిజెపి నాయకులు ముకుంద నాగేశ్వర్ ఎద్దేవ చేశారు. మంగళవారం ఓ ప్రత్యేక ప్రకటన ద్వారా జిల్లా అభివృద్ధి పనుల గురించి పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మ గౌరవం కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల టిఆర్ఎస్ పాలనలో నీళ్లు, నిధులు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ కు తరలించుకపోయారని, వికారాబాద్ జిల్లా పేరుతో ముఖ్యమంత్రి గారు నిధులు కొడంగల్ ప్రాంతానికి తరలించుకు పోతున్నారని ఆరోపించారు. 1000 రోజులు పూర్తయిన కాంగ్రెస్ పాలనలో పేరు వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి వేలకోట్ల నిధులు కొడంగల్ కే ఖర్చు పెట్టడం, అందులో 10 శాతం నిధులు కూడా పరిగి, తాండూర్, వికారాబాద్ లకు కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలపై అవగాహన లేని నాయకత్వమే అభివృద్ధికి శాపంగా మారిందని, ప్రజలు భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో నూతన ఉద్యమ నాయకత్వాన్ని చట్టసభలకు పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 317 వల్ల వికారాబాద్ జిల్లా నిరుద్యోగులకు, యువతకు శాపంగా మారిందని ఆయన పేర్కొన్నారు. పార్టీలు మారి అధికారాన్ని అనుభవించిన జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించిన మంత్రులు మహేందర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని పరిగి, వికారాబాద్, తాండూర్ లకు ఒరిగిందేమీ లేదని వివరించారు. ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల నుంచి జిల్లాలోని ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని, భవిష్యత్తులో కూడా వస్తాయన్న నమ్మకం కలగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలనా సౌలభ్యం కొరకు పరిగిని రెవిన్యూ డివిజన్ గా మార్చాల్సి ఉందని, దీంతోపాటు కంకల్, దిర్సంపల్లి- దాదాపూర్ మరికల్, వెన్న చెడ్, తట్టేపల్లి వంటి నూతన మండలాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నా పట్టించుకోవడంతేదని యన ఆరోపించారు. పరిగిలో 2015, 2022 లో శంకుస్థాపన చేసిన రైతు బజార్, మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల భవనాలను ఇంకా పూర్తి చేయలేదని వివరించారు. పరిగి లో నూతన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసేదెప్పుడని, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించారు. గత టీఆర్ఎస్ పాలనలో ఎన్నికల హామీలైన పరిగిలో పాలిటెక్నిక్ కళాశాల, తాండూరు కంది బోర్డు, స్టోన్ క్రషింగ్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదని స్పష్టంచేశారు. 2019 నాటికే పూర్తవ్వాల్సిన టీఎస్పీఏ - మన్నెగూడ జాతీయ రహదారి పనులు ప్రస్తుతం జరుగుతున్నా పూర్తయ్యేది ఎప్పుడోనని ఎద్దేవచేశారు. 2018లో ప్రారంభమైన లక్నాపూర్ ప్రాజెక్ట్ సుందరీకరణ, పూడికతీత పనులు ఇంకా ఎప్పటికి పూర్తవుతాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాబోయే ఎన్నికలలో నూతన ఉద్యమ నాయకత్వాన్ని గెలిపించి చట్టసభలకు పంపించాలని ఆయన ప్రకటన ద్వారా ప్రజలను కోరారు.

దక్షిణ తీర రైల్వే
విశాఖపట్నం
మమ్మల్ని అనుసరించండి X @SCoRailway
వెబ్ సైట్: www.scor.indianrailways.gov.in

టెండర్ నోటీసు నంబర్: 14-Mech-VB-DISC-TPT-26-27
తేదీ: 09.10.2026
PUB/SCoR-396

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి పక్షాన Dy.CME/CRS/TPTY వారు, క్రింద పేర్కొన్న ముగింపు తేదీ మరియు సమయం ఉదయం 11:00 గంటల లోపు టెండర్ నంబర్‌కు వ్యతిరేకంగా ఈ-టెండర్లను (E-Tenders) ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు మాన్యువల్ ఆఫర్‌లు (భౌతికంగా సమర్పించేవి) అనుమతించబడవు మరియు అలా వచ్చిన ఏవైనా మాన్యువల్ ఆఫర్‌లు తిరస్కరించబడతాయి.

క్రమ సంఖ్య: 1
పని యొక్క వివరణ: టెండర్ నోటీసు నంబర్ 14-Mech-VB-DISC-TPT-26-27 తేదీ: 09.10.2026 ప్రకారం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి, సౌత్ కోస్ట్ రైల్వే నందు ఓపెన్ టెండర్ ప్రాతిపదికన వర్క్స్ కాంట్రాక్ట్ ద్వారా 300 నంబర్ల వందే భారత్ వీల్ డిస్కుల (ICF డ్రాయింగ్ నెం. AAA02161 for MC & AAA02173 for TC ప్రకారం రఫ్ మెషిన్డ్) మెషినింగ్, డ్రిల్లింగ్ మరియు స్టాటిక్ బ్యాలెన్సింగ్ పనులు.
అంచనా వ్యయం (రూపాయలలో): రూ. 1,19,00,595/-
బిడ్ సెక్యూరిటీ / ఈఎండీ (రూపాయలలో): రూ. 2,38,000/-
పని పూర్తి చేయవలసిన కాలపరిమితి: 24 నెలలు
ముగింపు తేదీ మరియు సమయం: 24.10.2026 నాడు ఉదయం 11.00 గంటలకు.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండర్ పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు లోకేషన్: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.

మరిన్ని టెండర్ నిబంధనలు/వివరాల కొరకు (టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి) మరియు టెండర్ డాక్యుమెంట్లు, కొరిజెండం (సవరణలు) డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ను సందర్శించండి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్,
(Deputy CME/CRS/TPTY acting)
క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి
SCoR-A437

మరిన్ని టెండర్ నిబంధనలు/వివరాల కొరకు మరియు టెండర్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి దయచేసి క్రింది వెబ్‌సైట్లను సందర్శించండి:
https://www.ireps.gov.in లేదా
www.scor.indianrailways.gov.in

## బొల్లిగూడెంలో దుర్గామాతను దర్శించుకున్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్**

బోడుప్పల్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడెంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధులతో కొనసాగు తున్నాయి. ఈ సం దర్భంగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు .అనంతరం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మేయర్ పాల్గొన్నారు. క్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. భక్తిభావంతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పడతం లోకేష్,ఓర్సు మల్లేష్,కాలనీవాసులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర):రేపు మానుకోట జిల్లాలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో హిందుస్థాన్ ఏరోనాటిక్ లిమిటెడ్ సి .ఎస్ .ఆర్ యాక్టివిటీ సమన్వయంతో మానుకోట జిల్లాలోని నిరుపేద మహిళ సోదరీమణులకు వారి స్వయం అభివృద్ధి లక్ష్యంగా పెద్ద ఎత్తున సుమారు 1500 మందికి స్వింగ్ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఉదయం 10 గంటలకు మానుకోట పట్టణంలోని ఎస్వీ శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో. మరియు నెల్లికుదురు మండలంలో అనంతరం దంతాలపల్లి మండలంలో అర్హులైన లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుంది మానుకోట హుస్సేన్ నాయక్ క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమానికి మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యాలయంలో హుస్సేన్ నాయక్ క్యాంపు కార్యాలయం ప్రతినిధులు గడ్డం అశోక్ క్యాచివల్ శ్యాం సుందర్ శర్మ పల్లె సందీప్ చిట్టిమల్ల శ్రీను మాలోతు బాలు నాయక్ గూగులోతు సురేష్ నాయక్ బానోత్ శ్రీను నాయక్ పెద్దబోయిన రవి యాదవ్ చుక్కల నరేష్ చుక్క శ్యామ్ పైండ్ల పవన్ పాల్గొనడం జరిగింది

## ఐటీఐ ప్రవేశాలకు మరో అవకాశం అక్టోబర్ 15 చివరి గడువు

### అర్హులైన విద్యార్థులు వాక్-ఇన్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

### కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి. రమేశ్ ప్రకటన



కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 14(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలతో పాటు ఏటీసీ, ఆర్టీఐ, మైనారిటీ ఐటీఐల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఐదో విడత వాక్-ఇన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి. రమేశ్ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు అక్టోబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
వాక్-ఇన్ అడ్మిషన్ల ప్రక్రియ అక్టోబర్ 13 నుంచి 15వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐటీఐ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోని విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ "ఊట్.వశ్రీుఅస్త్రుఱు.ఐశీఙ.ఱఅ" (ష్ట్రబు:://ఊట్.వశ్రీుఅస్త్రుఱు.ఐశీఙ.ఱఅ) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు రూ.100 ధ్రువీకరణ రుసుము చెల్లించాల్సి ఉంటుందని, ఇప్పటికే దరఖాస్తు చేసుకుని రుసుము చెల్లించిన వారు మళ్లీ చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అలాంటి వారు నేరుగా తమకు నచ్చిన ట్రేడ్లు, ఐటీఐలను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేసుకోవచ్చన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేసిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంబంధిత పరిశీలన కేంద్రంగా నియమించిన ప్రభుత్వ ఐటీఐకి ఉదయం 10 గంటలకు హాజరై టోకెన్ తీసుకోవాలని సూచించారు. టోకెన్ పొందిన వారికి మధ్యాహ్నం 1 గంట నుంచి సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపడతారని వివరించారు. పదో తరగతి, కొన్ని కోర్సులకు ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రవేశాలకు అర్హులని తెలిపారు. 2026 ఆగస్టు 1 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, గరిష్ఠ వయోపరిమితి లేదని పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి అర్హతతో ప్రవేశం కల్పించే ట్రేడ్ల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లోని ట్రేడ్ సిలబస్ విభాగంలో పరిశీలించాలని సూచించారు.దరఖాస్తు సమయంలో విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఒకే ఆన్‌లైన్ దరఖాస్తుతో వివిధ ఐటీఐల్లోని పలు ట్రేడ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎక్కువ ఆప్షన్లు ఎంపిక చేసుకోవడం ద్వారా సీటు పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఆయా ఐటీఐల్లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల వివరాలను కూడా వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కావున అర్హులైన విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకుని, వాక్-ఇన్ అడ్మిషన్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి. రమేశ్ కోరారు.

## కామ్రేడ్ గుండ్ల మల్లేష్ గారి సేవలు మరువలేనివి

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: (విజన్ ఆంధ్ర)నేడు కామ్రేడ్ గుండా మల్లేష్ గారి వర్ధంతి సందర్భంగా అసిఫాబాద్ లో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే గుండ మల్లేష్ కార్మిక, కర్షక, దళిత సామాజిక పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ గుండా మల్లేష్ అని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవలో తనదైన ముద్ర వేసి. శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాశీ కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ని అసెంబ్లీలో సబ్ ప్లాన్ చట్టాన్ని తీర్మానం చేయించిన ఘనత గుండా మల్లేష్ దే అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం తన గళాన్ని వినిపిస్తూ ,దళితుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన ఆయన, దళిత హక్కుల పోరాట సమితి (ఐఎూ) వ్యవస్థాపక అధ్యక్షులుగా దళిత ఉద్యమానికి విశేష సేవలందించారు అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, కమ్యూనిస్టు భావజాలం ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు సాగాలనే ఆకాంక్షతో కామ్రేడ్ గుండా మల్లేష్ గారి ప్రజా పోరాట జీవితం నేటి యువతరనికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ దళిత హక్కుల సాధనకు, కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక సమానత్వ స్థాపనకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిరె ప్రకాష్, సిపిఐ వాంకిడి మండల కార్యదర్శి కొదురుపాక మహేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వర్కుల రాకేష్, ధర్మె రాకేష్, మండోకర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరీ నిర్మూలనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలి

### స్వేచ్ఛా రథం ప్రచార కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు



గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)వెట్టిచాకిరీ నిర్మూలనపై జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా కళాకారులు తమ ప్రదర్శనలతో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు అన్నారు. మంగళవారం ఐడీఓసీ ఆవరణంలో వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రస్థాయి 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు ఇతర అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టి చాకిరీ బాధితులు, అసంఘటిత రంగ కార్మికులకు తమ హక్కులు, అందుబాటులో ఉన్న సహాయ మార్గాలపై అవగాహన కల్పించడంతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ 08069434343 ను ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వెట్టి చాకిరీని పూర్తిగా నిరోధించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, అవసరమైన సహాయం, పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, ఎలాంటి ఒత్తిడి, బెదిరింపులు లేదా శ్రమ దోపిడీ ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులను గుర్తించి, విముక్తి కల్పించి, పునరావాసం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. హెల్ప్ లైన్ ఫోన్ నంబరు కు సమాచారం అందించడం ద్వారా వెట్టి చాకిరీ ఘటనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి వేణుగోపాల్, డిడబ్ల్యుఓ సునంద, డిఇఓ విజయలక్ష్మి, కళాకారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ

### దేవాలయం నుండి దేవరగట్టు వరకు రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



మల్దకల్ అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందడం జరిగింది.అనంతరం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి దేవరగట్టు వరకు రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యే కి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే ని వేద పండితులు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూత్వరలో జరగబోయే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు దేవర గట్టుకు వెళ్లి స్వామిని దర్శించుకుని రావడానికి వీలుగా రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంతేగాక దాసంగాలు సమర్పించడానికి కూడా ఎంతో వేలుగా ఉంటుందని తెలిపారు.ఆలయ చైర్మన్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్, ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు, జిల్లా సీనియర్ నాయకులు సత్య రెడ్డి, సీతారాం రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు వాల్మీకి పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంజిరి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కాగజ్‌నగర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామంలో తెలంగాణ రక్షణ సేవా సమితి సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కావేటి సవిత మనోహర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కావేటి సవిత మనోహర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పండుగలో ఉత్సాహంగా పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో మహిళలు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించేలా సాగాయి.

## మేడిపల్లిలో 'ది ఫ్యాషన్ క్లబ్' ప్రారంభం

### ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి




బోడుప్పల్,అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడిపల్లి డివిజన్ పరిధిలోని మేడిపల్లి నుంచి పర్వతాపూర్ వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ది ఫ్యాషన్ క్లబ్' ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫ్యాషన్ క్లబ్ యజమాని సుభాని ఆహ్వానం మేరకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొన్ని షాప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫ్యాషన్ క్లబ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సంపాదించుకుంటూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆకాష్ రెడ్డి, బోడిగె ప్రశాంత్ గౌడ్, ఫ్యాషన్ క్లబ్ యజమాని సుభాని,వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### అక్టోబర్ 21 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు

### విద్యార్థులు, యువతకు వ్యాసరచన, షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ఆస్తుల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన వీర పోలీసులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు వెల్లడించారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు గుర్తుచేస్తూ, పోలీసుల సేవలు, బాధ్యతలు, ప్రజా భద్రతలో వారి పాత్రను విస్తృతంగా తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అక్టోబర్ 21న ప్రారంభమయ్యే సంస్మరణ కార్యక్రమాలు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవమైన అక్టోబర్ 31 వరకు కొనసాగనున్నాయి.పోలీసుల విధులు, ప్రజా రక్షణలో వారి సేవలు, నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరు, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించడంతో పాటు అమరవీరుల కుటుంబాలను పరామర్శించి, వారి త్యాగాలను స్మరించుకోనున్నారు. పోలీస్ అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా జిల్లాలోని ప్రధాన కూడళ్ల వద్ద సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అక్టోబర్ 21 నుంచి 31 వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలను వివరించే పాటల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.విద్యార్థులు, పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు: యువతలో సామాజిక బాధ్యత, దేశభక్తి, సైబర్ భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పెంపొందించేందుకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు "సైబర్ నేరాల నివారణలో పోలీసుల--పౌరుల పాత్ర" లేదా "డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర -- విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండగలరు?" అనే అంశాల్లో ఒకదానిపై వ్యాసం రాయవచ్చు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులు "సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర" లేదా తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాల్లో పాల్గొనవచ్చు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ప్రత్యేక విభాగాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు పనిచేస్తున్న సిబ్బంది "ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు" లేదా "పోలీస్ అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర -- దాని దుర్వినియోగాన్ని నివారిస్తూ వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాలకు సద్వినియోగం చేసుకోవడం ఎలా?" అనే అంశాల్లో ఒకదానిపై వ్యాసం రాయవచ్చు. ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులు "పౌరుల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయవలసిన కృషి" లేదా "క్షేత్రస్థాయిలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడం ఎలా?" అనే అంశాల్లో పాల్గొనవచ్చు. వ్యాసాలు 500 పదాలకు మించకుండా ఉండాలి. ప్రతి విభాగంలో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఈ పోటీల్లో పాల్గొనే వారందరూ కూడా తాము రాసే ఎస్సే రైటింగ్ ని తప్పని సరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలకు యువతకు ఆహ్వానం: పోలీసుల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, సామాజిక సమస్యలపై సృజనాత్మకత ద్వారా అవగాహన కల్పించేందుకు జిల్లాలోని విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నారు. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాల నిర్మూలన, సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు, పోలీస్ శాఖ ప్రతిష్ఠను ప్రతిబింబించే ఇతర అంశాలపై ఫోటోలు, వీడియోలు రూపొందించవచ్చు. షార్ట్ ఫిల్మ్‌లు మూడు నిమిషాలకు మించకుండా ఉండాలి. ఉత్తమంగా నిలిచిన ఫోటోలు, వీడియోలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్వోకు అందజేయాలని ఎస్పీ సూచించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు కేవలం నివాళులకే పరిమితం కాకుండా, ప్రజల్లో పోలీసుల త్యాగాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు, యువతలో దేశభక్తి క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను బలోపేతం చేసే వేదికలుగా నిలవనున్నాయి. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి త్యాగాలు పోలీస్ శాఖకు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంస్మరణ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## నారాయణపూర్‌లో యువకుడి మృతి

### బావిలో లభ్యమైన పల్లె సాయికిరణ్ మృతదేహం.. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై వెంకటకృష్ణ



రెబ్బెన అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామంలో యువకుడి మృతి కలకలం రేపింది. గ్రామానికి చెందిన పల్లె రామయ్య కుమారుడు పల్లె సాయికిరణ్ మృతి చెందాడు. గ్రామ సమీపంలోని బావిలో సాయికిరణ్ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బావిలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ పరిస్థితులను పరిశీలించి వివరాలు సేకరించారు. యువకుడి మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. పోలీసుల విచారణ అనంతరం ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఇందిరమ్మ ఇండ్ల టవర్ల శంకుస్థాపన ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేత బద్దం నరసింహారెడ్డి

ఘట్‌కేసర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం గ్రామంలో సర్వే నం. 10/పి తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను పోచారం మున్సిపల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బద్దం నరసింహారెడ్డి మంగళవారం స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. సుమారు రూ. 43.20 కోట్ల వ్యయంతో 480 ఫ్లాట్ల నిర్మాణానికి గాను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఈ భారీ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను, సభా ప్రాంగణాన్ని బద్దం నరసింహారెడ్డి నిశితంగా పరిశీలించి, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా బద్దం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్‌లు, ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నందున, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల టవర్ల శంకుస్థాపన ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేత బద్దం నరసింహారెడ్డి

ఘట్‌కేసర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) :మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం గ్రామంలో సర్వే నం. 10/పి తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను పోచారం మున్సిపల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బద్దం నరసింహారెడ్డి మంగళవారం స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. సుమారు రూ. 43.20 కోట్ల వ్యయంతో 480 ఫ్లాట్ల నిర్మాణానికి గాను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఈ భారీ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను, సభా ప్రాంగణాన్ని బద్దం నరసింహారెడ్డి నిశితంగా పరిశీలించి, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా బద్దం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్‌లు, ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నందున, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రాజ్యాంగ సంస్థలను అప్రతిష్ట పాలు చేయడమే కాంగ్రెస్ నైజం

## ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఎస్సై /పీసీ ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి (ఎఫ్ఏసి) నర్సింగరావు

గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఎస్సై /పీసీ ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి (ఎఫ్ఏసి) నర్సింగరావు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఎస్సీ,ఎస్టీ గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.అభ్యర్థులకు డిసెంబర్ 20వ తేదీ వరకు ఉచిత వసతి సౌకర్యంతో కూడిన శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అవసరమైన ధ్రువపత్రాలతో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను నేరుగా సంప్రదించి ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిగ్రీలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగాల సాధనకు సిద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 8977340006, 8500334470, 8309657774 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నర్సింగరావు తెలిపారు.

## సిద్దిపేటలోపత్తి కొనుగోలను దసరా నుండి ప్రారంభించాలి అదన కలెక్టర్ ఆదేశాలు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి13 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లాలోదసరా నుండి జిల్లాలో పత్తి కొనుగోలుప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 9 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 23 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. పత్తి కొనుగోలు చేసేందుకు అన్ని కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, తేమ శాతం కలిసి యంత్రాలు సిద్ధం చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి దుర్గం ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా తూనికలు మరియు కొలతల అధికారి శివరంజని, సిసిఐ అధికారులు, పత్తి మిల్లర్లు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన కమిటీకి నియామక పత్రాల అందజేత

### పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : కర్రే రాజేష్

### నూతన బాధ్యులకు నియామక పత్రాలు అందజేసిన డివిజన్ అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి బద్దం నర్సింహారెడ్డి



ఘట్‌కేసర్, అక్టోబర్ 13 (ప్రజా దేశం) : కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే రాజేష్ పిలుపునిచ్చారు. పోచారం డివిజన్ పరిధిలోని పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని, నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను కర్రే రాజేష్ ముఖ్య నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కర్రే రాజేష్ మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరించాలని సూచించారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పోచారం గ్రామంలో పార్టీకి తిరుగులేని ఆదరణ తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నూతన కమిటీ సభ్యులు పరస్పర సమన్వయంతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచిస్తూ, బాధ్యతలు స్వీకరించిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బద్దం నర్సింహారెడ్డి, భాస్కర్ రెడ్డిలతో పాటు డివిజన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీఎల్‌లో రాజ్‌పుతానా రాయల్స్‌కు వరుసగా రెండో విజయం

హైదరాబాద్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-2లో డిఫెండింగ్ ఛాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్ 6-0తో చెరో ఆర్చర్స్‌ను చిత్తు చేసింది. వరుసగా మూడు ఓటముల తర్వాత పుంజుకున్న రాయల్స్‌కు ఎల్లా గిబ్సన్(60/60), మెటె గజోజ్, సంగీత కీలకంగా నిలిచారు. చెరో తరఫున కేసీ కౌఫ్‌హోల్డ్, అతాను దాస్, కుమ్‌కుమ్ మోహోడ్ ఆడారు. ఈ విజయంతో రాజ్‌పుతానా రాయల్స్ ఆరు పాయింట్లకు చేరుకుంది. బుధవారం చెరో ఆర్చర్స్-పృథ్వీరాజ్ యోధాస్, కాకతీయ నైట్స్-రాజ్‌పుతానా రాయల్స్, చోళ చీఫ్స్-మైటీ మరాఠాస్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

### ఓటమి భయంతోనే ఓటు చోరీ డ్రామాలు..!

### రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు, ఎన్నికల సంఘానికి క్షమాపణ చెప్పాలి

### జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు




గద్వాల అక్టోబర్ 13( విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో (డికె.బంగ్లా) ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూకేంద్ర ఎన్నికల సంఘం (సిఈసి) అత్యంత పారదర్శకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఅర్) ప్రక్రియపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు కేవలం వారి రాజకీయ దివాళాకోరతనానికి నిదర్శనం అని అన్నారుసుప్రీంకోర్టు తీర్పును కూడా గౌరవించరా అని, ఈ ఎస్ఐఅర్.ప్రక్రియ అంతా చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారమే జరుగుతోందని మే 27, 2026 న గౌరవ సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీం కోర్ట్ ) స్పష్టమైన తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టే ఈ ప్రక్రియ చెల్లుబాటు అవుతుందని చెప్పిన తర్వాత కూడా, కాంగ్రెస్ పార్టీ ఇంకా అబద్ధాలను ప్రచారం చేయడం అంటే న్యాయవ్యవస్థను సైతం అవమానించడమే అవుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఒక రాష్ట్రంలో ఒక నీతి, ఢిల్లీలో ఒక నీతి ఉంటుందా అని ప్రశ్నించారు. కేరళలో వారి సొంత హోంమంత్రే ఎస్ఐఅర్. ప్రక్రియ ద్వారా నకిలీ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు, అక్రమ ఓటర్లను తొలగించడానికి వీలవుతుంది అని అంగీకరించారు. తెలంగాణ, కర్ణాటక, కేరళ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇదే వ్యవస్థ ద్వారా ఎన్నికలు జరిగితే ఒప్పుకుంటారు.కానీ వారు ఓడిపోయే రాష్ట్రాల్లో మాత్రం ఎన్నికల సంఘంపై నిందలు వేస్తారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అని విమర్శించారు.అక్రమ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎందుకు ఉలిక్కిపడుతోందని, దేశ భద్రతకు ముప్పుగా మారిన అక్రమ చొరబాటుదారుల ఓట్లను, బోగస్ ఓట్లను తొలగించడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు. ఎందుకంటే ఆ బోగస్ ఓట్లే వారి రాజకీయాధారం. నిజమైన ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) నేరుగా ఇళ్లకు వెళ్లి డాక్యుమెంట్లు సేకరిస్తారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇంత పారదర్శకమైన ప్రక్రియను కాంగ్రెస్ ఎందుకు అడ్డుకోవాలని చూస్తోంది అని ప్రశ్నించారు.తెలంగాణలో ఈ ప్రక్రియను విజయవంతం కాకుండా చూసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు, ఎన్నికల సంఘానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు.దేశవ్యాప్తంగా 124 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఈ సర్ చట్టబద్ధ ప్రక్రియలో పాలుపంచుకుంటూ ఓటర్ల జాబితా శుద్ధీకరణను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించే ఈ మంచి ప్రక్రియను తప్పుబడుతూ, కాంగ్రెస్ నేతలు ఇది తప్పు ప్రక్రియ అని నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న మేధావులు, ఇంటలెక్చువల్స్ అందరూ ఈ సర్ ప్రక్రియ మంచిదేనని చెబుతుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం తమ అనవసర ఆలోచనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ?కాబట్టి, కాంగ్రెస్ నేతలు వెంటనే తమ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న ఈ మంచి ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నాలు ఆపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, శ్యామ్, రాష్ట్రమహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,జిల్లా యువమోర్చ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిల మోర్చా అధ్యక్షురాలు సమత మధుగౌడ్ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు కుంటల మాధవి, భారతి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు..

## రాజ్యాంగ బద్ధ సంస్థలను బజారుకిడుస్తున్న ఇండి కూటమి

### .కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట ,అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) ప్రతి ఎన్నికల్లో ఓటమి చెందుతున్న కాంగ్రెస్ ఇండి కూటమి రాజ్యాంగ బద్ధ సంస్థలపై దాడులు నిర్వహిస్తున్నాయి అని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారం అందని వద్రాక్షగా మిగలడంతో అక్కసుతో పార్లమెంట్ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ విచ్ఛిన్నకర శక్తులతో కలిసి ఆందోళన చేస్తున్నారని ఆరోపించారు.సుప్రీంకోర్టు అంటే కూడా రాహుల్ గాంధీరేవంత్ రెడ్డి ఎంపీగా ఎన్నికైనప్పటికీ రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిపక్వత రాలేదని విమర్శించారు. నిన్నటి ఎస్ ఐ ఆర్ వ్యతి రేక ర్యాలీసుప్రీం కోర్టు వైపు వెళ్లడం తెలియజేస్తుంటే, ఆయనకంటే ఎక్కువ అనుభవం ఉన్న కాంగ్రెస్ ముఖ్య మంత్రులు రేవంత్ రెడ్డి డీకే శివకుమార్ రాహుల్ గాంధీ తోక పట్టుకొని సుప్రీంకోర్టుకు వెళ్లడం చూస్తుంటే వారి రాజకీయ అనుభవం ఎక్కడ పోయిందో అర్థం కావడం లేదన్నారు. ఇలాంటి కోతి పనులు చేసే రాహుల్ గాంధీ తన తప్పు డు వ్యాఖ్యానాలపై తప్పుడు పద్ధతులపై సుప్రీంకోర్టు చేత గతంలో అనేకసార్లు మొట్టికాయలు తిన్న సంగతి ఇంకా ప్రజానీ కం మరువలేదన్నారు. అయినప్పటికీ విదేశీ నిధుల చేత భారత దేశాన్ని కబలించే సోరోస్ నిధుల చేత డీప్ సేఫ్ శక్తుల చేత నడిపించబడుతున్న ఓటు చోరీ" వ్యతిరేక ఆందోళన గురించి సుప్రీం కోర్టు ఇప్ప టికే చాలా స్పష్టమైన అభిప్రాయాలను వెల్లడిం చిందనీ తెలిపారు.మామూలు వ్యక్తిని మొద లుకొని ప్రతిపక్ష నాయకుని వరకు ప్రతి ఒక్కరికి కోర్టు తలుపులు తెరిచే ఉంటా యని కోర్టు పద్ధతి ప్రకార మే రావాలని సూచించిన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో భారత న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉంచి పిటిషన్ ల ద్వారా ఈ సమస్య పరిష్క రించుకోవాలన్న ధ్యాస లేదా అని అన్నారు. ప్రజాభి మానం కోల్పోయిన తరునా ఇండికూటమి నాయకుల ప్రవర్తన ముందే కోతి ఆపై కల్లు తాగింది అన్న చందాన మారిందనీ విమర్శించారు.రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ వ్యతిరేకంగా ఆందోళన చేస్తే వారికి ఒరిగేదేమి ఉండదనీ తెలిపారు. ఇండి కూటమి సి జే ఐ చెప్పిన విధంగా కోర్టు కు వెళ్లాలని, సుప్రీం కోర్టుకు ర్యాలీలు తీసుకు వెళ్లడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి పొర పాటు చేసినందుకు ఇండి కూటమి కూటమి నాయకు లందరూ సుప్రీంకోర్టుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## డబుల్ రోడ్డు,వంతెనల పనులు నాణ్యతతో వేగవంతంగా చేపట్టాలి



నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దజట్రం స్టేజి నుండి మక్తల్ మండలంలోని జక్లేర్ గేట్ వరకు 100 శాతం కేంద్ర ప్రభుత్వ సి ఆర్ ఐ ఎఫ్ నిధులు రూ.36 కోట్ల నిధులతో చేపడుతున్న రోడ్డు పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా చేపట్టాలనిసామాజిక కార్యకర్త హెచ్ . నర్సింహా కోరారు. మంగళవారం ఊట్కూర్ మండల పరిధిలోని అవసలోనిపల్లి వాగు దగ్గర నిర్మిస్తున్న వంతెన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బి టి రోడ్డు గురించి, వంతెనల గురించి ఎన్నోసార్లు అధికారులకు, మంత్రులకు మరియు ముఖ్యమంత్రి కి వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందని, సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కోరడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో అవుసలోని పల్లి వాగు పొడుతుంటే బస్సు అక్కడనే ప్రయాణికులను దింపి డిపోకు రిటర్న్ పోతే ఆ వాగు దగ్గరనే నిరసన కార్యక్రమాలు చేసి పెద్దజట్రం, అవసలోనిపల్లి, బిజ్వార్, పులిమామిడి చెరువు కట్ట దగ్గర వంతెన నిర్మించి డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. ప్రయాణికుల కష్టాలను అర్థం చేసుకొని డబుల్ రోడ్లు మరియు వంతెనలను మంజూరు చేసిన పాలమూరు ఎంపీ డీకే అరుణ కు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ ధనలక్ష్మి దేవి అవతారంలో జమ్ములమ్మ అమ్మవారు



గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)దసరా శరన్నవరాత్రుల సందర్భంగా గద్వాల మండలంలోని జమ్మిచేడు గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారు మూడవ రోజు మంగళవారం శ్రీ ధనలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.సంపద, శుభాలు ప్రసాదించే ధనలక్ష్మి దేవిఅష్టలక్ష్ముల్లో ధనలక్ష్మి దేవికి విశిష్టమైన స్థానం ఉంది. సంపద, ఐశ్వర్యం, శుభం, సుఖసంతోషాలకు ధనలక్ష్మి దేవి ప్రతీకగా భక్తులు భావిస్తారు. ధనం అంటే కేవలం ఆర్థిక సంపద మాత్రమే కాకుండా కుటుంబ సౌఖ్యం, సంతృప్తి, దానధర్మాలు చేసే మనసు, ఇతరులకు సహాయం చేసే గుణం కూడా అని ఆధ్యాత్మిక భావన తెలియజేస్తుంది. ధనలక్ష్మి దేవిని భక్తితో ఆరాధించడం ద్వారా తమ కుటుంబాల్లో సుఖశాంతులు, శ్రేయస్సు కలగాలని భక్తులు ప్రార్థిస్తారు.శ్రీ జమ్ములమ్మ అమ్మవారు తమను నమ్మి కొలిచే భక్తులను కరుణతో కాపాడుతారని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. కష్టసమయాల్లో అమ్మవారిని స్మరించుకుంటూ, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలగాలని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారి దివ్య దర్శనం భక్తుల్లో ఆధ్యాత్మిక విశ్వాసాన్ని, మనోధైర్యాన్ని మరింత పెంపొందిస్తోంది.ఎహిళల కుంకుమార్చనలు..ఆలయంలో ఆధ్యాత్మిక సందడి..నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ఒక్కో రూపంలో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయానికి గద్వాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, ఇతర భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తూ భక్తిపారవశ్యంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.భక్తులకు సౌకర్యాల కల్పనపై ఆలయ అధికారుల దృష్టిదసరా నవరాత్రులకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకునేలా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నవరాత్రుల వేడుకలు భక్తిశ్రద్ధలతో సజావుగా సాగేందుకు ఆలయ అధికారులు చేస్తున్న కృషి భక్తులకు తోడ్పాటునందిస్తోందిశ్రీ జమ్ములమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయం దసరా నవరాత్రుల సందర్భంగా భక్తజనంతో కళకళలాడుతోంది.

## వడ్లకొండలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు.. అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర);- వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని , వడ్లకొండ గ్రామంలో స్నేహ జ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గత 15 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు దుర్గామాత అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వడ్లకొండ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.దేవి నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

## ఓటు హక్కును హరిస్తే సహించేది లేదు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి 14 రంగాల కార్మికుల హెచ్చరిక!

### సిద్దిపేట పట్టణంలో 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 13సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు రాష్ట్ర భవనాల అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వము ఓటు హక్కును అపహాస్య పాలు చేస్తుందని దానిని ఓటు హక్కును రక్షించుకోవడం మన అందరి బాధ్యతని కాబట్టి మనందరం కలిసి కట్టుగా నడుమ బిగించాల్సిన సమయము ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి పునాది ప్రజల ఓటు హక్కు. ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్నికల సంఘంపై ఉంది. ఓట్ల చోరీ జరిగిందనే ఆరోపణలు, ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్ల తొలగింపుపై వస్తున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంబాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.భవన నిర్మాణ కార్మికులు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అలాంటి కార్మికులు వలస వెళ్లారనే కారణంతో వారి ఓటు హక్కు దెబ్బతినకూడదు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎ×=) ప్రక్రియలో నిజమైన, అర్హులైన ఓటర్ల పేర్లను సరైన విచారణ లేకుండా తొలగించకూడదు. మరణించినవారి పేర్లను, చట్టప్రకారంతొలగించాల్సిన నమోదులను పరిశీలించాలి. అదే సమయంలో జీవించి ఉన్న అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలికేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మా ప్రశ్న: ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటుకు సమానమైన విలువ ఉన్నప్పుడు, పేదలు, వలస కార్మికులు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితులు ఎందుకు ఏర్పడాలి? ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎవరికీ అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గారు ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలపై, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై సమగ్రంగా స్పందించాలి. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తోందని తన చర్యలద్వారానిరూపించుకోవాలి. వచ్చిన ఆరోపణలను ఆధారాలతో పరిశీలించి, విచారణ ఫలితాలను ప్రజల ముందు ఉంచాలికేంద్ర బీజేపీ ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి 14 రంగాల భవన నిర్మాణ కార్మికుల స్పష్టమైన హెచ్చరిక: అర్హులైన పౌరుల ఓటు హక్కును కాపాడాలి. ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయనే ఆరోపణలపై పారదర్శక విచారణ జరపాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైందని తేలితే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.ఓటు హక్కు ఎవరు ఇచ్చిన భిక్ష కాదు. అది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కును కాపాడటం ప్రతి ప్రజాస్వామ్య సంస్థ బాధ్యత. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ఏ రూపంలో ఉన్నా వాటిని ప్రశ్నిస్తాం. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుంది.జై కార్మిక ఐక్యత!జై ప్రజాస్వామ్యం!ప్రతి ఓటుకు రక్షణ --- ప్రతి పౌరుడికి సమాన హక్కు!ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు : ఎంజాలి మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి: తోట్ల పరశురాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: గిన్నారం మహేందర్, బందారం కనకరాజు, జిట్ట నరసింహులు, నూకల ఎల్లం, వారిగోలు ఎల్లం, బైరి నందం, దరిపల్లి దేవరాజ్, మరి ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి ఎన్ ఆర్ కే ఎసకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## గీత దాటే వారికి ఫైనల్ డెడ్ లైన్

అనంతపురం. అక్టోబరు 13 ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వానికి కొందరు ఎమ్మెల్యేల వ్యవహారశైలి పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు , ప్రజాప్రతినిధులకు అవినీతి రహిత, పారదర్శక పాలన అందించాలని పదే పదే దిశానిర్దేశం చేస్తున్నారు. పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు వ్యక్తిగతంగా పిలిపించి క్లాస్ పీకినా, హెచ్చరికలు జారీ చేసినా కొందరు నాయకులు మాత్రం తమ పాత అలవాట్లను మానుకోకపోవడం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది.అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుల వ్యవహారాలు రాష్ట్ర రాజకీయాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి. అనంతపురంలో అధికారులు, వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు, సెటిల్‌మెంట్ల ఆరోపణలు రావడంతో పాటు ఆడియో క్లిప్పులు వైరల్ కావడం స్థానికంగా కలకలం రేపింది. మరోవైపు పోలవరం నియోజకవర్గంలో ఇసుక మైనింగ్ దందాలు, దేవుడి భూముల వివాదాలు, రూ.21 లక్షల డీలింగ్స్ ఆడియో లీక్‌లతో జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వార్తల్లో నిలిచారు.

## 'ప్రాజెక్ట్ సిద్ధి'లో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లను అభినందించిన సీపీ రష్మి పెరుమాళ్,




సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) రష్మి పెరుమాళ్, ఐపిఎస్ ప్రత్యేక చొరవతో ప్రారంభించిన 'ప్రాజెక్ట్ సిద్ధి' లో భాగంగా ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) కానిస్టేబుళ్లు సరికొత్త నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారని , విధి నిర్వహణకే పరిమితం కాకుండా తమలో దాగివున్న ప్రతిభను వెలికితీసేలా ఈ కార్యక్రమంరూపుదిద్దుకుంది అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏఆర్కానిస్టేబుళ్లు క్రీడలు కరాటే, యోగా వంటి శారీరక దృఢత్వ శిక్షణలతో పాటు టైలరింగ్, ఆటోమొబైల్ మెకానిక్స్ వంటి సాంకేతిక, వృత్తి విద్యా నైపుణ్యాలలో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలపై నిర్వహించిన ఫీడ్‌బ్యాక్ సమీక్షలో సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,అంకితభావంతో పనిచేసిన కానిస్టేబుళ్లను గుర్తించి సీపీ రష్మి పెరుమాళ్అభినందించారు. ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసా పూర్వకంగా వాచ్‌లు మరియు నాణ్యమైన రన్నింగ్ షూస్ అందజేశారు. పోలీస్ సిబ్బంది సమగ్ర వికాసానికి, మానసిక ఉల్లాసానికి ప్రాజెక్ట్ సిద్ధి ఎంతగానో ఉపయోగపడుతోందని కానిస్టేబుళ్లు హర్షం వ్యక్తం చేశారు.పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు ఆధునిక, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం చాలా అవసరం. 'ప్రాజెక్ట్ సిద్ధి' ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని రష్మి పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు.

## ఘనంగా ముగిసిన అండర్ 14 కుస్తీ పోటీలు

### ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన పాలమూరు

### జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి డి ఈ ఓ గోవిందరాజు




నారాయణపేట అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) గత మూడు రోజులుగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 లెవెల్ రెజ్లింగ్ పోటీలో ముగిసా యి.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన డి ఈ ఓ గోవింద రాజు, పాఠ శాల ప్రధానోపా ధ్యాయురాలు అన్నపూర్ణ అధ్యక్షతన కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి మంచిపేరు తీసుకొని రావాలి అని అన్నారు. నారాయణపేట జిల్లా చదువులతో పాటు ఆటలలో చాలా ముందు ఉన్నాము,జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో జిల్లాలో రెజ్లింగ్ కు ప్రత్యేక కోచింగ్ నిర్వహిస్తున్నాము, రెజ్లింగ్ ఆటలో పాలమూరు జిల్లా తరుపున నారాయణపేట జిల్లా క్రీడాకారులు నాలుగు గోల్డ్,నాలుగు సిల్వర్ మెడల్స్ సాధించి మన జిల్లా పేరు నిలబెట్టారు అని అన్నారు.అండర్ 14 రెజ్లిం గ్ లో 20 కేటగిరీలో పోటీ లు నిర్వహించారు ఇందు లో విజయం సాధించిన వారు ఈనెల 30నుండి న్యూఢిల్లీ త్యాగరాజు స్టేడి యంలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటా రని నారాయణపేట జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తెలిపారు. పోటీలో విజేత లకు మెడల్స్ మరియు బహుమతులను ముఖ్య అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, కానుకుర్తి గ్రామ సర్పంచ ఎన్ నారాయ ణ,ఉప సర్పంచ్ యశోద, దామరగిద్ద సింగిల్ విండో చైర్మన్‌ఈదప్ప,నారాయణపేట మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ సదాశివరెడ్డి, మండల విద్యాశాఖ అధి కారి సురేష్,విద్యాశాఖ కార్యాలయ అధికారులు నాగార్జున రెడ్డి,విద్యాసా గర్, యాదయ్య,సంగీత లు,ఎస్ జి ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ వేణుగోపాల్,రెజ్లింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నర్సిములు,మండలం లోని సర్పంచులు,వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట ప్ప, రామకృష్ణారెడ్డి,బాల రాజ్ గౌడ్,రవి కుమార్, నెల్సన్,సాయినాథ్, బీరప్ప,నర్సింహారెడ్డి, బాలరాజు,నర్సింహారెడ్డి,కోచ్ శ్రీనివాస్, రాజేష్, బస్వరాజు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు కాను కుర్తి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు అవుట్ ఫాల్ రెగ్యులేటర్ పనులను వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### హనుమకొండలోని కాపువాడలో నాలా విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర)భద్రకాళి చెరువు వరద నీటి అవుట్ ఫాల్ రెగ్యులేటర్ పనులను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండలోని కాపువాడలో భద్రకాళి చెరువు కట్ట వద్ద చేపట్టిన నాలా విస్తరణ పనులను, భూ సేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిగిలి ఉన్న భూ సేకరణ ప్రక్రియను, నాలా విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ నాలా విస్తరణకు సంబంధించిన చేపట్టిన పనులను వేగవంతం చేయడంతో పాటు మిగిలి ఉన్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీఓ వెంకటేశ్, మున్సిపల్ ఎస్ఈ రాజ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ రాంప్రసాద్, ఈఈ రవికుమార్, సీపీ రవీంద్ర రెడేకర్, ఈఈ కిరణ్ కుమార్, డీఈ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల అప్రమత్తతే నేరాల నివారణకు తొలి అడుగు

### దసరా సెలవుల్లో ఖాళీ ఇళ్లపై ప్రత్యేక నిఘా..

### పోలీస్ గస్తీ ముమ్మరం

### ఇళ్ల భద్రతపై ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)దసరా పండుగ సెలవుల సందర్భంగా ప్రజలు స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లే సమయంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, దొంగతనాలు సహా ఇతర నేరాల నివారణకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ గస్తీని ముమ్మరం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు తలుపులకు పటిష్టమైన తాళాలు వేయాలని, వెనుక తలుపులు, బాల్కనీలను కూడా జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. బంగారు ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరచుకోవాలని సూచించారు. ఎక్కువ రోజుల పాటు ఇంట్లో ఎవరూ ఉండని సందర్భంలో నమ్మకమైన పొరుగువారికి తెలియజేయడంతో పాటు, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## నూతన ఉత్పత్తులను విడుదల చేసిన సైకిల్ ప్యూర్




హైదరాబాద్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : 78 ఏళ్ల పరిమళాల వారసత్వాన్ని కొనసాగిస్తున్న సైకిల్ ప్యూర్ అగర్‌బత్తి, పండుగ సీజన్‌ను పురస్కరించుకుని హైదరాబాద్‌లో రాయల్ సిరీస్, బన్సూరి దర్శన్‌లను ఆవిష్కరించినట్లు సంస్థ సీఈఓ, ఎండీ అర్జున్ రంగ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూజ్, దసరా, యజ్ఞంలతో పాటు ఈ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొచ్చి, ఏటా 1,200 కోట్లకు పైగా అగర్‌బత్తీలను ఉత్పత్తి చేస్తూ 75కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారతకు తోడ్పడుతున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తున్న సైకిల్ ప్యూర్, 12 ఏళ్లుగా కార్బన్ న్యూట్రల్‌గా కొనసాగుతోందని పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో అక్టోబర్ 14 న FSSAI లైసెన్స్ మేళా

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర)జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు ఫుడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పొందే ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి లైసెన్స్, రిజిస్ట్రేషన్ పొందేందుకు అవసరమైన సహకారం అందించేందుకు బుధవారం, అక్టోబర్ 14న లైసెన్స్ మేళా నిర్వహించనున్నట్లు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత తెలిపారు.ఈ మేళా ఉదయం 10 గంటల నుంచి మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, రెండో అంతస్తు, గది నంబర్ 218లో నిర్వహించనున్నారు.జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, ఆహార పదార్థాల తయారీదారులు, విక్రయదారులు తదితర ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాల్సిన వారు మేళాకు హాజరై, అవసరమైన వివరాలు తెలుసుకొని లైసెన్స్ ప్రక్రియకు సంబంధించిన సహకారం పొందాలని సూచించారు.

# ఇందువాసి మృతుల కుటుంబాలకు న్యాయం చేయండి

### యాదగిరి ఎమ్మెల్యే చెన్నారెడ్డి పాటిల్ ను, డీస్పీ ను కలిసిన

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)కర్ణాటక రాష్ట్రం యాదగిరి నియోజకవర్గం లో భారత్ మాలపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన ఇద్దరు ఏసేపు, నాగన్న లు మృత్యువాత పడగా మరికొంతమందికి గాయాలయ్యాయి. ఎమ్మెల్యే మంగళవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాదానికి గల కారణాలు, మృతుల కుటుంబాలకు పరిహారం అందేలా యాదగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే చెన్నారెడ్డి పాటిల్ ను, డిఎస్పి ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతులంతా దినసరి కూలీలను వీరిని మానవత దృక్పథంతో ఆదుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరగా రెండు మూడు రోజుల్లో సంబంధిత కాంట్రాక్టర్, వాహన యజమానిని పిలిచి మాట్లాడుతానని, కచ్చితంగా మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని యాదగిరి ఎమ్మెల్యే చన్నారెడ్డి పాటిల్ హామీ ఇచ్చారు. అనంతరం రాయచూరు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఏదైనా ఇబ్బందులు కలిగితే ఫోన్ ద్వారా నన్ను సంప్రదించాలని వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు కురుమన్న, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణరెడ్డి, రవి, సుధీర్ గౌడు, వీరన్న గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

### పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్

### కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పర్యాటక & సాంస్కృతిక శాఖ) వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాదు నుంచి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు ఐడీఓసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రవాణా, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలు, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు. పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలిరాష్ట్రవ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇటువంటి ప్రాజెక్టులకు ఆసక్తి చూపే ప్రైవేట్ పెట్టుబడిదారులు ఉంటే జిల్లా స్థాయిలో వారిని గుర్తించి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా స్వదేశ్ దర్శన్ పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాలకు అనువైన ప్రాజెక్టులను గుర్తించి, నిధుల సమకూర్చుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణనతోనే అభివృద్ధి ప్రణాళికలకు పునాది,

### డిజిటల్ విధానంలో జనాభా వివరాల సేకరణ,

### చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులను ప్రారంభించిన,

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,




నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 13 ప్రజల అవసరాలను గుర్తించి, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు జనగణన కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. జనగణన--2027 నిర్వహణలో భాగంగా మంగళవారం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించే రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ....., జనగణనలో సేకరించే వివరాలు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు దోహదపడతాయన్నారు. ఈసారి డిజిటల్ విధానంలో మొబైల్ ఫోన్ల ద్వారా జనాభా వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సు, వృత్తి తదితర వివరాలను నిర్దేశిత ప్రశ్నావళి ప్రకారం సేకరిస్తారని వివరించారు.జనాభా గణాంకాల ఆధారంగా ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అంచనా వేయడంతోపాటు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల అవసరాలను గుర్తించవచ్చన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలకు ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమాచార సేకరణలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి తప్పులకు తావులేకుండా వివరాలను నమోదు చేయాలని సూచించారు.వచ్చే ఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి 28 వరకు ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి కుటుంబాల వివరాలను సేకరించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జనగణన విధివిధానాలు, డిజిటల్ నమోదు ప్రక్రియ, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెండు రోజుల శిక్షణలో సిబ్బందికి అవగాహన కల్పించనున్నారు.కార్యక్రమంలో రాష్ట్ర జనగణన అధికారులు శివరామకృష్ణ, కె. రజిత్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని డి. సుజాత, అదనపు జనగణన అధికారి నరసింహస్వామి, చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు బతుకమ్మ సంబరాలు..

### ముగ్గులు, పాటల పోటీలు



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర);-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నేడు 7(బుధవారం) వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.అక్టోబరు 14న సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా మహిళా ఉద్యోగులకు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉద్యోగులందరికీ పాటల పోటీలు, అంత్యాక్షరి, స్టాండప్ కామెడీ పోటీలు జరగనున్నాయి. అలాగే వివిధ శాఖల మధ్య ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ వేషధారణ, ఉత్తమ బిందీ పోటీలను నిర్వహించనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్

### గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారునికి రూ. 1 లక్ష ప్రమాద బీమా అందజేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర )హనుమకొండలోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారుడు హనుమకొండకు చెందిన కుంటమల్ల గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి బ్యాంక్ ప్రమాద బీమా కింద మంజూరైన రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయల) పరిహారాన్ని డీఆర్‌డీవో ( డి ఆర్ డి ఓ ) మేన శ్రీను చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యురాలు, నామినీ అయిన కుంటమల్ల స్వప్న కి బ్యాంక్ ప్రతినిధుల సమక్షంలో చెక్కు/పరిహార పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డీఆర్‌డీవో మేన శ్రీను మాట్లాడుతూ... బ్యాంక్ ఖాతాదారులకు అందించే ఇలాంటి బీమా పథకాలు ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఎంతగానో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఖాతాదారుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను మరియు సామాజిక బాధ్యతను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మ్యాదరి సందీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ ఆదాయం రూ 7,84, 790



అల్వాల్, అక్టోబర్ 13,(విజన్ ఆంధ్ర): అల్వాల్ పట్టణ పరిధిలోని దేవుని అల్వాల్ లో వెలిసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వాహాధి కారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు కే.మోహన్ రెడ్డి పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో హుండిని లెక్కించగా 7, 84 వేల 790 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహాధికారి సతీష్ కుమార్ వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు పంతులు శ్రీను పంతులు, వంశీ పంతులు, వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, రామచంద్ర రావు, సుమతి రెడ్డి,శారద, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 15వ వార్డు అభివృద్ధే ప్రథమ ధ్యేయం

**కోటి 20 లక్షలతో వార్డు అభివృద్ధి**

**శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి ప్రత్యేక సహకారం**

**వార్డు కౌన్సిలర్ పాపగారి విజయలక్ష్మి విజయ్ కుమార్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ కారణంగా వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కొరకు 60 కోట్లు మంజూరు చేయించారని వారు అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల 15వ వార్డుకు చెందిన మారుతి నగర్ లో హైదరాబాద్ టు వికారాబాదుకు వేళ్ళే మేయిన్ రోడ్డు నుండి స్లోక ఇంటర్నేషనల్ స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం నిమిత్తం మున్సిపల్ కమిషనర్ విక్రం సింహా రెడ్డి, డిఈఈ కొండల్ రావు, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ వార్డు అభివృద్ధికి ఒక కోటి 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. వార్డులో ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, సుధాకర్ మాజీ కౌన్సిలర్లు జైదుపల్లి మురళి, పట్లోళ్ళ ప్రభాకర్ రెడ్డి, మధుకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిసె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే ప్రథమ లక్ష్యం

**వార్డులో మొత్తం రేషన్ కార్డులు 566, పాతవి 456, కొత్తవి 110**

**బూత్ నంబర్ 131లో 830 కాగా తొలగించబడిన ఓట్లు 131, మిగిలినవి 699**

**బూత్ నంబర్ 132 లో 782 కాగా తొలగించబడిన ఓట్లు 116, మిగిలినవి 666**

**2వ వార్డు కౌన్సిలర్ ఎరుకల సుధాకర్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని 2వ వార్డు కౌన్సిలర్ ఎరుకల సుధాకర్ అన్నారు. వార్డులో పరిష్కరించాల్సిన సమస్యలను ముందుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 2వ వార్డుకు చెందిన ధన్నారం గ్రామ కౌన్సిలర్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. వార్డులో మొత్తం రేషన్ కార్డు లబ్దిదారులు 566 కాగా పాతవి 456, కొత్తవి 110. అర్హులైన లబ్దిదారులందరికీ మొత్తం 566 స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ నంబర్ 131లో 830 ఓట్లు ఉంటే అందులో 131 మంది ఓటర్ల పేర్లను వివిధ కారణాలతో తొలగించగా మిగిలిన ఓటర్లు 699 మంది మిగిలారన్నారు. 132 బూత్ లో మొత్తం ఓటర్లు 782 కాగా అందులో నుండి 116 ఓటర్ల పేర్లు వివిధ కారణాలతో తొలగించగా మిగిలిన ఓటర్లు 666 మంది ఓటర్లు మిగిలారన్నరు. ప్రస్తుతం 2వ వార్డులో మొత్తం ఓటర్లు 1365 మంది అర్హులయ్యారని ఆయన తెలిపారు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికపై జనసేనలో ఆసక్తికర చర్చ

**-పవన్ కళ్యాణ్‌కు సన్నిహితుడైన పారిశ్రామికవేత్తకు అవకాశం దక్కేనా?**

**-కూటమికి సంబంధం లేకుండా సొంతంగా పోటీ చేసే ఆలోచనలో జనసేన!**

హైదరాబాద్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాజకీయాల్లో జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో జనసేన తరఫున ఎవరిని బరిలోకి దింపుతారనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉండే, పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ ప్రముఖ పారిశ్రామికవేత్తకు అవకాశం కల్పించే అంశంపై ప్రచారం సాగుతోంది. సాఫ్ట్‌వేర్, వ్యాపార రంగాల్లో విశేష అనుభవం కలిగి, సమాజం పట్ల బాధ్యతతో పాటు ప్రజాసేవపై ఆసక్తి ఉన్న నాయకుడిని ఎన్నికల బరిలోకి దింపాలనే ఆలోచన పార్టీలో ఉందనే చర్చ వినిపిస్తోంది. వివాదాలకు దూరంగా ఉంటూ, వ్యాపార రంగంలో సంపాదించిన అనుభవాన్ని ప్రజాసేవకు వినియోగించగల వ్యక్తికి అవకాశం కల్పిస్తే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో జనసేనను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతతో పాటు వివిధ సామాజిక వర్గాలకు చేరువ కావడం వంటి అంశాలపై పార్టీ దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఖైరతాబాద్ ఉప ఎన్నిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఎన్నిక ద్వారా పార్టీ ప్రజల్లో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకునే అవకాశాలపైనా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వ్యాపార, సాంకేతిక రంగాల్లో అనుభవం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే అభివృద్ధి, ఉపాధి కల్పన, యువతకు అవకాశాలు, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై వినూత్న ఆలోచనలకు అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సదరు పారిశ్రామికవేత్తకు జనసేన తరఫున అవకాశం దక్కుతుందా? తెలంగాణలో పార్టీ నాయకత్వం ఖైరతాబాద్ ఉప ఎన్నిక కోసం ఎలాంటి వ్యూహాన్ని అనుసరించనుంది? అన్న అంశాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అయితే, ఖైరతాబాద్ ఉప ఎన్నికలో జనసేన అభ్యర్థి ఎంపికకు సంబంధించి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ప్రచారంలో ఉన్న ఈ అంశాలపై స్పష్టత రావాలంటే పార్టీ అధిష్ఠానం నిర్ణయం వెలువడే వరకు వేచి చూడాల్సిందే. రానున్న రోజుల్లో జనసేన అనుసరించే వ్యూహం, అభ్యర్థి ఎంపికపై వెలువడే ప్రకటన తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారనుంది.

## ఘనంగా ఉద్యమ జేఏసీ కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు..!





కాప్రా/అక్టోబర్ -13 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ జే.ఏ.సీ(జాయింట్ యాక్షన్ కమిటీ ) మాజీ మాజీ కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు దొమ్మాటి కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఎం ఎల్ సి ఎం. కోదండరాం కిరణ్ కుమార్ రావును ఘనంగా సన్మానించారు. స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అన్ని జిల్లాల్లో జేఏసీ నిరాహార దీక్షలు, రాస్తారోకో, వంట వార్పు తదితర ఆందోళన కార్యక్రమలలో దొమ్మటి కిరణ్ కుమార్ రావు చురుగ్గా పాల్గొన్నరని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై అనేక రకాల నిరసన కార్యక్రమాల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కీర్తి శ్రీనివాస్, దాసారం శ్రీనివాస్, వెంకటాపురం రవి, ఇడుపాక సురేష్,నర్రా శ్రీనివాస్ రెడ్డి,సింగం రాజు, నరేష్,టి.పి.సి.సి. ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్,ఎరువ అశోక్, తదితరులు పాల్గొన్నారు

## ఘట్‌కేసర్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారి చేతివాటం

**అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తూ లక్షల్లో వసూళ్లు!**



ఘట్‌కేసర్, అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) : నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారే స్వయంగా వాటికి రక్షణ కవచంలా మారుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారి చేతివాటం ప్రదర్శిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కి లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా పోచారం డివిజన్ పరిధిలోని జోడిమెట్లలో నిబంధనలకు విరుద్ధంగా ఒక భారీ అక్రమ షెడ్డు నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా, రాత్రింబవళు పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక ఉన్న రహస్యమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ షెడ్డు నిర్మాణానికి స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారే అండదండలు అందిస్తున్నారని, నిర్మాణదారుడి నుంచి భారీగా ముడుపులు ముట్టడంతోనే కళ్లు మూసుకుని కూర్చున్నారని స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. సాధారణ ప్రజలు చిన్నపాటి ఇల్లు కట్టుకోవాలన్నా వేల కొద్దీ నిబంధనలు చూపిస్తూ ఇబ్బందులకు గురిచేసే సదరు అధికారి, ఇంత భారీ ఎత్తున నిబంధనలను ఉల్లంఘించి షెడ్డు నిర్మిస్తుంటే ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు వెళ్లినా నామమాత్రపు పరిశీలనలతో కాలయాపన చేస్తూ, నిర్మాణదారులకు సమయం ఇస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రజాధనాన్ని, చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారి ఇలా లక్షల రూపాయల కోసం అక్రమార్కులకు కొమ్ముకాయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోందిఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం తక్షణమే స్పందించి జోడిమెట్లలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై విచారణ జరపాలని, అవినీతికి పాల్పడుతూ అక్రమార్కులను ప్రోత్సహిస్తున్న సదరు టీపీఓపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్సవ రథం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)భద్రకాళి దేవాలయంలో రథోత్సవం నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రూపుదిద్దుకుంటున్న ఉత్సవ రథం పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. రథోత్సవ ఏర్పాట్ల వివరాలను ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ కార్య నిర్వహణాధికారి సునీత ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆలయ మాడవీధుల్లో ఉత్సవ రథం సజావుగా తిరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి చెరువులో తగినంత నీటి వసతి లేనందున తెప్పోత్సవానికి తాత్కాలికంగా నీటి కొలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రాంప్రసాద్, అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భద్రకాళి తాగునీటి జలాశయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. భద్రకాళి తాగునీటి జలాశయానికి దేవాదుల నీరు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగ సుబ్రహ్మణ్యేశ్వరుడికి ఏకనామ స్మరణ

### 'ఓం నమో సుబ్రహ్మణ్యం' నామస్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణం



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్13(విజన్ ఆంధ్ర);-ప్రసిద్ధి ప్రఖ్యాతిగాంచిన నాగ సుబ్రహ్మణ్యేశ్వరుడికి మాలధారణ చేసిన స్వాములు ఏకనామ స్మరణ చేశారు. మండలంలోని ఊకల్ హవేలీ గ్రామంలో కొలువుదీరిన శ్రీ వల్లి దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం మండల దీక్ష చేపట్టిన స్వాములు 'ఓం నమో సుబ్రహ్మణ్యం' అంటూ ఏకనామ స్మరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు ఉదయాన్నే స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, చతుర్వేద పారాయణంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మండల దీక్ష చేపట్టిన స్వాములు రోజంతా 'ఓం నమో సుబ్రహ్మణ్యం' అంటూ స్వామివారి ఏకనామ స్మరణలో పాల్గొంటారని తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్, సుభాష్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు.పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తమ్జీత్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి. ఉసాన్, ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షులు ద్వారంపూడి నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రత్యేక నమోదుకు ప్రత్యేక శిబిరాలు

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)భారత ఎన్నికల సంఘం ( ఈ సీఐ ) ఆదేశాల మేరకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో స్థానం పొందేలా చూడటమే లక్ష్యంగా హనుమకొండ జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం తెలిపారు. ప్రధాన లక్ష్యం: "అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో చేర్చబడాలి మరియు అనర్హమైన పేర్లు ఏవీ ఉండకూడదు" అనేదే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశం. ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంప్స్ ): హనుమకొండ జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో 15.10.2026 మరియు 16.10.2026 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడతాయి. ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు? ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేనివారు ( లెఫ్ట్-అవుట్ ఎలక్టర్స్ ). మొదటిసారి ఓటరుగా పేరు నమోదు చేసుకోదలచిన యువత / కొత్త ఓటర్లు. చేయవలసిన విధానం: పైన పేర్కొన్న తేదీలలో అర్హులైన వారు తమ సంబంధిత పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఫారం-6 ( ఫామ్ -6) ద్వారా దరఖాస్తులను సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అధికారుల అందుబాటుబాటు: ఈ ప్రత్యేక శిబిరాల సమయంలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ లు) మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు ( బి ఎల్ ఎ లు) పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కోరారు.మరిన్ని వివరాల కోసం మీ ప్రాంతంలోని బూత్ స్థాయి అధికారులను ( బి ఎల్ ఓ ) లేదా హనుమకొండ జిల్లా ఎన్నికల విభాగాన్ని సంప్రదించగలరని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం..

**- వ్యక్తిపై కేసు నమోదు, అరెస్ట్ రిమాండ్**

**- తలమడుగు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన ఎస్ఐ డి రాధిక**



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 ( విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగి నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై తలమడుగు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన తొకాల శివకిరణ్ తన తండ్రికి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో హెర్నియా ఆపరేషన్ చేయించే సమయంలో భరంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీక్ పరిచయమయ్యాడు. తాను కలెక్టరేట్‌లో పనిచేస్తున్నానని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించగలనని నమ్మబలికాడు. ఫిర్యాదిదారుడు బీకామ్ చదివినట్లు తెలుసుకొని, వైద్య ఆరోగ్య శాఖలో డ్రగ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు. ఈ క్రమంలో ఉద్యోగం ఇప్పించేందుకు ప్రాసెసింగ్ ఖర్చులు, ఉన్నతాధికారులకు చెల్లింపుల పేరుతో రూ.80,000 డిమాండ్ చేశాడు. అతని మాటలు నమ్మిన శివకిరణ్ 24-08-2026న భరంపూర్ గ్రామానికి వెళ్లి రూ.27,000 నగదుగా చెల్లించగా, మరో రూ.3,000ను రఫీక్ సూచన మేరకు ప్రషాంత్ అనే వ్యక్తికి ఫోన్‌పే ద్వారా పంపించాడు. మొత్తం రూ.30,000 చెల్లించినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు, డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా స్పందించకుండా ఫిర్యాదిదారుడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో బాధితుడు 30 సెప్టెంబర్ న తలమడుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు సూచించారు. నిందితుడి వివరాలు: 1. ఎం.డి. రఫీక్ ఏ మహమ్మద్ రఫీక్ (42), తండ్రి మహమ్మద్ హనీఫ్, భరంపూర్ గ్రామం, తలమడుగు మండలం, ఆదిలాబాద్ జిల్లా. రెవెన్యూ శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నాడు. కేసు వివరాలు: క్రైమ్ నంబర్ 205/2026, సెక్షన్లు 318(4), 316(5) బి ఎన్ ఎస్ నిందితుని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# పాలకుల నిర్లక్ష్యం పై త్వరలో పాత్రికేయుల పోరుబాట

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**





హైదరాబాద్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మాట తప్పిన పాలకుల వైఖరి పై త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, టీజేయు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఏటీ రాజారావు, కే. రాజశేఖర్ యాదవ్ లతో పాటు పలువురు స్థానిక జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా వీరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పారని, అక్రెడిటేషన్ కార్డుల పంపిణి వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందని, జర్నలిస్టుల ఆరోగ్య సమస్య, సామాజిక భద్రతలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బంది పడుతున్నారని, ఇంటి జాగల కోసం ఎదురు చూసి ఎంతోమంది జర్నలిస్టులు చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక అనేక చిన్న, మధ్యతరహా పత్రికలు, కేబుల్ ఛానళ్ళు మూతపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై త్వరలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ఉంటుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ కు జర్నలిస్టులంతా అండగా ఉండాలని, జిల్లాల్లో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. సంగారెడ్డి జిల్లాలో త్వరలో నూతన నాయకత్వంలో మహాసభ జరుగుతుందని తెలిపారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించే వీడీసీలపై చర్యలు తప్పవు.

**- డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి.**



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర):ఆదిలాబాద్ సబ్ డివిజన్ పరిధిలో వీడీసీలు చట్టపరిధిలోనే పనిచే యాలని, చట్టవ్య తిరేక కార్యకలాపాలకు అనధికార అనుమతులు ఇస్తూ వాటిని ప్రోత్సహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు. గత ఏడాది కాలంగా ఆదిలాబాద్ సబ్ డివిజన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి 13 కేసులు నమోదు చేసి, 47 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వీడీసీలు బెల్ట్ షాపుల నిర్వహణకు, ఇసుక అక్రమ రవాణాకు, లైసెన్స్ లేని కల్లు దుకాణాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అనధికార అనుమతులు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సంక్షేమానికి సహకరించాల్సిన కమిటీలు చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించడం సరికాదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి అండగా నిలిచినా, అక్రమ కార్యకలాపాలకు అనుమతులు ఇచ్చినా, వాటిలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భాగస్వాములైనా బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి కోరారు.

# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**- బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియోలతో విస్తృత ప్రచారం కల్పించాలి**

**- సూపర్ ఎల్‌నినో ప్రభావాలపై బతుకమ్మ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- పర్యాటక అభివృద్ధి పనులను స్థానిక ఇంజినీరింగ్ శాఖలతో త్వరితగతిన పూర్తి చేయాలి**

**- రెండు వారాల్లోగా పర్యాటక ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి**

**- హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలి**

**- రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్.**



నిజామాబాద్, అక్టోబర్ 13 :( విజన్ ఆంధ్ర) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ) వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం హైదరాబాదు నుంచి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రవాణా, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.

***పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి***

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.

కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇటువంటి ప్రాజెక్టులకు ఆసక్తి చూపే ప్రైవేట్ పెట్టుబడిదారులు ఉంటే జిల్లా స్థాయిలో వారిని గుర్తించి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా స్వదేశ్ దర్శన్ పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాలకు అనువైన ప్రాజెక్టులను గుర్తించి, నిధులు సమకూర్చుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా రెవెన్యూ అధికారి గీత, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం.. అక్రమ షెడ్డు నేలమట్టం!

**- జోనల్ కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి టౌన్ ప్లానింగ్ అధికారులు**

**- పద్మనగర్ రింగ్‌రోడ్డు సమీపంలో అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు**

**- క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కూల్చివేత చర్యలు**

**- ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల స్పందనకు నిదర్శనం**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సత్ఫలితాలనిస్తే క్షేత్రస్థాయిలో మార్పులు సాధ్యమవుతాయని జీడిమెట్ల సర్కిల్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన మరోసారి చాటిచెప్పింది. పద్మనగర్ రింగ్‌రోడ్డు సమీపంలో అనుమతులు లేకుండా షెడ్డు నిర్మిస్తున్నారంటూ ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశించడంతోపాటు, నిబంధనల ఉల్లంఘన ఉన్నట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు నిర్మాణాన్ని పరిశీలించి, అక్రమంగా ఉన్నట్లు నిర్ధారించిన అనంతరం షెడ్డును పూర్తిగా కూల్చివేశారు.

***ప్రజావాణిలో ఫిర్యాదు.. అధికారుల దృష్టికి సమస్య***

పద్మనగర్ రింగ్‌రోడ్డు సమీపంలో అనుమతులు లేకుండా షెడ్డు నిర్మిస్తున్నారంటూ వాజ్‌పేయి నగర్‌కు చెందిన ఓ వ్యక్తి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నిర్మాణంపై సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

***క్షేత్రస్థాయిలో పరిశీలన.. అక్రమ నిర్మాణంగా నిర్ధారణ***

ఉన్నతాధికారుల ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు ప్రాంతానికి చేరుకుని షెడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనల అంశాలను పరిశీలించిన అనంతరం అక్రమ నిర్మాణంగా నిర్ధారించారు. తదనుగుణంగా కూల్చివేత చర్యలు చేపట్టి షెడ్డును పూర్తిగా తొలగించారు.

ఫిర్యాదు నుంచి చర్యల వరకు.. వేగంగా స్పందన ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని కేవలం వినడానికే పరిమితం కాకుండా, వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ ఘటనలో ఫిర్యాదు అనంతరం పరిశీలన, కూల్చివేత చర్యలు చేపట్టడం గమనార్హం.

***అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా అవసరం***

జీడిమెట్ల సర్కిల్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ప్రారంభ దశలోనే నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి అడ్డుకోవడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడవచ్చని అభిప్రాయపడుతున్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై ఇదే తరహాలో స్పందిస్తూ, నిబంధనల ఉల్లంఘనలపై పక్షపాతం లేకుండా చర్యలు తీసుకుంటే ప్రజల్లో అధికార యంత్రాంగంపై నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొంటున్నారు.

# సంజీవయ్య నగర్‌లో కమాన్ ఏర్పాటుకు మార్గం సుగమం!

**- స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన మేడ్చల్ ట్రాఫిక్ అధికారులు**

**- ఏసీపీ, సీఐ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్ఐ రమేష్**

**- నిబంధనల ప్రకారం ఎన్‌ఓసీ జారీకి కృషి చేస్తామని హామీ**

**- భారీ వాహనాల నియంత్రణతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): సంజీవయ్య నగర్ ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలతో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు, తరచూ దెబ్బతింటున్న మ్యాన్‌హోళ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు, రహదారిపై ఇనుప కడ్డీలతో కమాన్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులతో చర్చించి, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) జారీకి కృషి చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ హామీ ఇచ్చారు.

***భారీ వాహనాలతో ఇబ్బందులు***

సంజీవయ్య నగర్, వాజ్‌పేయి నగర్, పద్మనగర్ ఫేజ్-2 ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. భారీ వాహనాల ఒత్తిడితో మ్యాన్‌హోళు తరచూ దెబ్బతినడం, కుంగిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

***క్షేత్రస్థాయిలో పరిశీలన***

సమస్య పరిష్కారంలో భాగంగా ప్రధాన రహదారిపై ఇనుప కడ్డీలతో కమాన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని స్థానికులు మేడ్చల్ ట్రాఫిక్ అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో ఏసీపీ, సీఐ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో కలిసి సంబంధిత ప్రాంతాన్ని సందర్శించారు. రహదారి పరిస్థితులను, భారీ వాహనాల రాకపోకల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. కమాన్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల అంశాన్ని పరిశీలించి, తదుపరి చర్యలపై సానుకూలంగా స్పందించారు.

***ఎన్‌ఓసీపై ఉన్నతాధికారులతో చర్చ***

కమాన్ ఏర్పాటుకు సంబంధించి ఉన్నతాధికారులతో చర్చించి, నిబంధనల ప్రకారం నిరభ్యంతర పత్రం జారీ అయ్యేలా కృషి చేస్తామని ఎస్ఐ రమేష్ హామీ ఇచ్చారు. పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం, సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంతో స్థానికుల్లో ఆశలు చిగురించాయి. అయితే, కమాన్ ఏర్పాటు కార్యరూపం దాల్చాలంటే సంబంధిత అధికారుల నుంచి అవసరమైన అనుమతులు లభించాల్సి ఉంది.

***అధికారులకు స్థానికుల కృతజ్ఞతలు***

ఈ పరిశీలనలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ డివిజన్, పద్మనగర్ ఫేజ్-2 అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్‌తో పాటు స్థానికులు రవికుమార్ యాదవ్, మేస్త్రీ శ్రీను, బన్నీ యాదవ్, కాశీ, వెంకటేష్ యాదవ్, కట్టా నాగబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన ఎస్ఐ రమేష్‌కు, సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ, సీఐలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కమాన్ ఏర్పాటుకు అనుమతులు లభించి, అది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే భారీ వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. తద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు మ్యాన్‌హోళ్లు పదేపదే దెబ్బతినే సమస్యకు కూడా కొంతవరకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# వాసు లేఔట్ సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాదయాత్ర!

**- కాలనీవాసులతో ముఖాముఖి.. సమస్యలపై ఆరా**

**- ప్రమాదకర విద్యుత్ తీగల మార్పునకు తక్షణ చర్యలు**

**- తాగునీరు, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యంపై అధికారులకు ఆదేశాలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మంగళవారం 130వ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని వాసు లేఔట్ కాలనీలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గల్లీల్లో పర్యటిస్తూ స్థానికులతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

***ప్రమాదకర విద్యుత్ తీగలపై ఆందోళన***

కాలనీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని, అపరిశుభ్రతతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొత్తగా ఏర్పాటైన గల్లీల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో పాటు సీసీ రోడ్లు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన విద్యుత్ తీగలను వెంటనే మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

***మౌలిక వసతుల కల్పనకు హామీ***

వాసు లేఔట్ కాలనీ అభివృద్ధికి గతంలో పలు మౌలిక వసతులు కల్పించామని ఎమ్మెల్యే వివేకానంద్ తెలిపారు. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటైన గల్లీల్లోనూ ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

***పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి***

కాలనీలో దోమల బెడద నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. వీధులు, గల్లీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను అధికారులు బాధ్యతగా పరిగణించి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో మున్సిపల్ ఉప కమిషనర్ లావణ్య, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మలతా రెడ్డి పాల్గొన్నారు. కాలనీవాసులు భాస్కర్ రెడ్డి, హరీష్, రమణయ్య, రాంబాబు, శ్రీనివాస్, యోగేష్, ఆదినారాయణ, భాస్కర్ రావు, వెంకటేష్, వందన, స్వాతి, నిత్య, లక్ష్మి, వసంత తదితరులు పాల్గొన్నారు.



# రెగ్యులరైజేషన్ కోసం ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె.




ములుగు అక్టోబరు 13, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం 21 ఏళ్ల క్రితం ప్రారంభించిన నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) లో తెలంగాణలో 70 శాతం సిబ్బంది ఒప్పంద, ఔట్ సోర్సింగ్ కింద పని చేస్తున్నారు. వైద్య శాఖలో 70 శాతం ఫీల్డ్ వర్క్ వీరి ద్వారానే జరుగుతుంది. డాక్టర్ల నుండి ఏఎన్ఎం లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు, స్వీపర్ల వరకు 78 కేడర్ల ఉద్యోగులు సేవలందిస్తున్నారు. వీరి కృషి వల్లే రాష్ట్రం దేశంలో మూడో స్థానంలో ఉంది. వారి డిమాండ్లు : షరతులు లేకుండా అందరినీ రెగ్యులరైజ్ చేయాలి, అంతవరకు 100% గ్రాస్ శాలరీ, సమాన పనికి సమాన వేతనం, మహిళలకు 180 రోజుల ప్రసూతి సెలవులు, అటవీ ప్రాంత ఉద్యోగులకు ట్రైబల్ అలవెన్స్, 5% ఇంక్రిమెంటు, 8% లాయల్టీ బోనస్ , హెల్త్ కార్డులు ఇవ్వాలి. ప్రభుత్వం చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునే వరకు సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మెలో ములుగు జిల్లా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాసర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

**- గోదావరి పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 13,(విజన్ ఆంధ్ర); బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం బాసరలో పర్యటించిన కలెక్టర్, ముందుగా శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని సూచించారు. ఆలయ నిర్మాణ పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి నది తీరంలోని పుష్కర ఘాట్లను పరిశీలించి, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖల ఈఈలు సుభాష్, అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- రీ సర్వే ప్రక్రియలో రైతుల సహకారం అవసరం - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 13,(విజన్ ఆంధ్ర); భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడం తో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవా రం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు.



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 13,(విజన్ ఆంధ్ర); జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 189 మంది వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాలలో చేరడం వల్ల చేకూరే ఆర్థిక, సామాజిక ప్రయోజనాలపై ఈ సందర్భంగా వారికి సమగ్రమైన అవగాహన కల్పించారు. వయోవృద్ధులలో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక స్వావలంబన సాధించడం, సంఘాల ద్వారా పరస్పర సహకార ప్రాముఖ్యతను వివరించారు. వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభించే రకరకాల ప్రయోజనాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేశారు. వయోవృద్ధులతో బతుకమ్మలను స్వయంగా తయారు చేయించి, వారితో బతుకమ్మ ఆటపాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన బాలుడి ప్రాణాలు కాపాడిన వైద్యులు.

**వివరాలు వెల్లడించిన జీజీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములు.**





నిజామాబాద్, అక్టోబర్13:( విజన్ ఆంధ్ర) : పాము కాటుకు గురైన బాలుడికి జీజీహెచ్‌లో అరుదైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు జీ జీ హెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్. రాములు వెల్లడించారు. మంగళవారం జీజీహెచ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన 9 సంవత్సరాల బాలుడికి ఈ నెల 5న తేదీన అర్ధరాత్రి ఇంట్లో కట్లపాము కాటుకు గురయ్యాడన్నారు.దీంతో నరాల బలహీనత (న్యూరోటాక్సిసిటీ), కనురెప్పలు వాలిపోయే (ప్టోసిస్) లక్షణాలతో జీజీహెచ్‌లో చేరాడని,ఆస్పత్రిలో చేరిన కొద్దిసేపటికే శ్వాస తీసుకోవడం కష్టంగా మారడంతో, పరిస్థితి విషమించకుండా వైద్య బృందం తక్షణమే స్పందించి అత్యవసరంగా 20 యాంటీ స్నేక్ వెనమ్ డోసులతో పాటు అట్రోపిన్, నియోస్టిగ్మైన్ మందులను అందించారన్నారు. శ్వాసక్రియను మెరుగుపర్చేందుకు వెంటనే మెకానికల్ వెంటిలేషన్‌పై ఉంచి వైద్యులు నిరంతరం పర్యవేక్షించారని,అన్ని రకాల సంప్రదాయ, సమగ్ర వైద్య విధానాలను అందించడంతో, చికిత్సకు చిన్నారి శరీరం సానుకూలంగా స్పందించిందన్నారు.ఆస్పత్రిలో చేరిన మూడో రోజున బాలుడి కి స్పృహ రాగా, నాలుగో రోజున వెయింటిలేటర్ సపోర్టును విజయవంతంగా తొలగించామన్నారు.మొదట బాన్స్ వాడ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం 6 వ తేదీన నిజామాబాద్ జీజీహెచ్ లో చేర్చారన్నారు .ప్రస్తుతం బాలుడు నరాల సంబంధిత సమస్యల నుంచి పూర్తిగా కోలుకున్నారని, పల్స్, బీపీ వంటి కీలక సంకేతాలు (వైటల్స్) స్థిరంగా ఉన్నాయని వెల్లడించారు. సమయానికి తగిన వైద్యం అందించడం వల్లే చిన్నారి కోలుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆస్పత్రి వైద్యులు పీడియాట్రిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్లు శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కీర్తిని జీజీహెచ్ సూపరింటెండెంట్? రాములు అభినందించారు.

# ప్లాట్ల డబుల్ రిజిస్ట్రేషన్‌తో మోసం.. ముగ్గురి పై కేసు నమోదు

**- ఇప్పటికే విక్రయించిన భూమిని మరోసారి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదు**

**- ఏ-1 రిమాండ్‌కు తరలింపు.. ఏ-2 అరెస్ట్, మరో నిందితురాలు పరారీలో - మావల ఇన్స్పెక్టర్ బేడీ ప్రేమ్ కుమార్**

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్టి సావర్గావ్ శివారులో ప్లాట్ల డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై మావల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా, ఏ-1ను రిమాండ్‌కు తరలించగా, ఏ-2కు అరెస్ట్. మరో నిందితురాలు పరారీలో ఉన్నట్లు మావల ఎస్‌హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2016లో భట్టి సావర్గావ్ శివారులోని సర్వే నంబర్ 52/3/1లో సంతన్న అనే వ్యక్తి నుంచి పలువురు ప్లాట్లు కొనుగోలు చేశారు. ఇందులో భాగంగా ఫిర్యాదుదారుడు మహమ్మద్ సమీర్ ప్లాట్ నంబర్ 309ను 40ఐ50 అడుగుల విస్తీర్ణంలో కొనుగోలు చేసి, డాక్యుమెంట్ నంబర్ 2719/2016 ద్వారా తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అయితే, ఇప్పటికే విక్రయించిన భూమిలోని 15 గుంటలను 2020లో ఎలాంటి సమాచారం లేకుండా రాళ్లబండి జ్యోతిర్మయి పేరుతో మరోసారి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ డబుల్ రిజిస్ట్రేషన్ కారణంగా ప్లాట్ల యజమానులు తమ స్థలాలను విక్రయించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఫిర్యాదు మేరకు క్రైం నంబరు 692/2026 యు/సెక్షన్. 420, 467, 468, 471 ఆర్/డబ్ల్యూ 34 ఐ పి సి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ-1, ఏ-2లను 12.10.2026న అరెస్ట్ చేయగా, ఏ-1ను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఏ-2కు అరెస్ట్. ఏ-3 పరారీలో ఉన్నట్లు మావల ఎస్‌హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. 1. దర్శనాల సంతన్న (63), ఎ/శీ దర్శనాల సత్తెన్న, నివాసం: భట్టి సావర్గావ్, ఆదిలాబాద్. (ఏ-1: అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు) 2. రాళ్లబండి భగవాండ్లు (61), ఎ/శీ రాళ్లబండి పోశెట్టి, నివాసం: భుక్తాపూర్, ఆదిలాబాద్. (ఏ-2: అరెస్ట్) 3. రాళ్లబండి జ్యోతిర్మయి. (ఏ-3: పరారీలో ఉంది)

# ఆదిలాబాద్ లో వైభవంగా బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. పూలను దైవంగా భావించి పూజించే అద్భుతమైన సంస్కృతి మన బతుకమ్మ పండుగ సొంతమని, పట్టణాలు, గ్రామాల్లో ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలో కుటుంబ నిర్మాణం నుంచి ప్రతి రంగంలోనూ మహిళలదే కీలక పాత్ర అని, తల్లిగా, బిడ్డగా వారు నిర్వహించే బాధ్యతలు అమూల్యమైనవని కొనియాడారు. మహిళలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించి అడ్డుకోవాలని, పురుషులతో పాటు మహిళలను సైతం సమానంగా చూడాలని పిలుపునిచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ్ అభియాన్, అడాప్షన్, బాల్య వివాహాల నిరోధం వంటి వివిధ పథకాలకు సంబంధించిన స్టాళ్లతో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. గతేడాది లాగే ఈసారి ప్రభుత్వం తరఫున అర్హులైన మహిళలందరికీ త్వరలోనే నూతన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఇలాంటి సాంస్కృతిక వేడుకలను మున్ముందు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి అతిథులు బతుకమ్మ పాటలపై ఆడారు. అనంతరం సివిల్ సర్వీస్ ఆటలకు జిల్లా నుండి ఎంపికైన క్రీడాకారులను కలెక్టర్ శాలువాతో సత్కరించే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, ఈడి



ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, జిల్లా మహిళ అధికారులు మిల్కా, సునీత కుమారి, డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, ఇతర అధికారులు, సిడిపిఓలు, అంగన్వాడిలు,ఇతర అధికారులు, సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి

***ఎంఈఓ లతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి***



నిజామాబాద్, అక్టోబర్ 13 :(విజన్ ఆంధ్ర) కస్తూర్బా గాంధీ విద్యాలయాలతో పాటు జిల్లాలోని ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. పలు చోట్ల సివిల్ వర్క్స్ మందకొడిగా సాగుతుండటం పట్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్లతో, ఎంఈఓ లతో కలెక్టర్ సమీక్ష జరిపారు. కేజీబీవి పాఠశాలల్లో నూతన భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, డ్రైనేజీల నిర్మాణ ప్రగతిని సమీక్షిస్తూ, పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు మంజూరీలు లభించని పక్షంలో వీబీ జీరాంజీ కింద ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎం.ఎస్.ఓ లు, ఎం.ఈ.ఓ.లు ప్రతీ నెల కనీసం రెండు పర్యాయాలు కేజీబీవీలను ఆకస్మికంగా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. బాలికలకు పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యా సంస్థల పరిసరాలు, ఆవరణ పరిశుభ్రంగా ఉండాలన్నారు. ముఖ గుర్తింపు విధానం (ఎఫ్.ఆర్.ఎస్) నూటికి నూరు శాతం అమలు చేయాలని, లేనిపక్షంలో జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. అస్తవ్యస్త పరిస్థితుల కారణంగా ఏదైనా విద్యా సంస్థలో అతిసారం, డెంగీ, మలేరియా వంటి కేసులు నమోదు అయితే సంబంధిత మండల విద్యా శాఖ అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఆయా బడులలో మౌలిక సదుపాయాల పనులతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాల ప్రగతిని, నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని మండల ప్రత్యేక అధికారులకు, ఎం ఈ ఓ లకు సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇంచార్జి జిల్లా విద్యా శాఖ అధికారి సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి.. మొత్తం 20 మంది నిందితుల అరెస్ట్

**- గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై రాళ్లు, కర్రలతో దాడి**

**- ఐదుగురు పోలీసులకు గాయాలు.. ప్రభుత్వ పోలీసు వాహనం ధ్వంసం**

**- సోమవారం ఏడుగురు, నేడు మరో 13 మంది అరెస్ట్**

**- పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర)విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసి, వారిని నిర్బంధించి, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో మొత్తం 20 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మంగళవారం మరో 13 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు మంగళవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుపేట గ్రామంలో అక్టోబర్ 10వ తేదీ ఉదయం గంజాయి కేసు దర్యాప్తులో భాగంగా వెళ్లిన పోలీసు సిబ్బందిపై ఈ దాడి జరిగింది. సిరికొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 90/2026, ఎన్ డి పి ఎస్ చట్టం కింద ఉన్న గంజాయి కేసు దర్యాప్తు నిమిత్తం ఇచోడా సీఐ సీహెచ్. రమేష్, కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్‌తో పాటు మరో ముగ్గురు పోలీసు సిబ్బంది ప్రభుత్వ పోలీసు వాహనంలో బంగారుపేట గ్రామానికి వెళ్లారు. గంజాయి కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో, కొందరు వ్యక్తులు గుంపుగా ఏర్పడి పోలీసులపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వడంతో పాటు, పోలీసు సిబ్బందిపై కర్రలతో దాడి చేసి గాయపరిచినట్లు, వారిని బలవంతంగా సర్పంచ్ ఇంటికి తీసుకెళ్లి నిర్బంధించినట్లు తెలిపారు. అంతేకాకుండా పోలీసులను చంపుతామని బెదిరించడం, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఫోన్‌ను ధ్వంసం చేయడంతో పాటు మరో సెల్‌ఫోన్, క్రైమ్ నంబర్ 79/2026కు సంబంధించిన సీడీ ఫైల్‌ను అపహరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఎడమ చేతికి ఎముక విరగగా, ఇచోడా సీఐ సీహెచ్. రమేష్ భుజం, వీపు భాగాల్లో గాయాలయ్యాయి. ఏఎస్ఐ రాథోడ్ బలిరామ్ ఎడమ చేయి, తొడ, భుజానికి గాయాలయ్యాయి. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ భీంరావుకు కుడి చేయి, నడుము భాగాల్లో గాయాలు కాగా, ఏఆర్ కానిస్టేబుల్ గంగారాంకు తలపై రక్తస్రావ గాయమైంది. ఈ ఘటనపై కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 92/2026 కింద బి ఎన్ ఎస్ సెక్షన్లు 109, 303(2), 137, 121, 140, 191 ఆర్/డబ్ల్యూ 190 మరియు ప్రభుత్వ ఆస్తుల నష్టం నివారణ చట్టం సెక్షన్ 3 కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తును ఇచోడా పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించి, దర్యాప్తులో భాగంగా నిందితులను అరెస్ట్ చేశారు.

నిందితుల అరెస్ట్ వివరాలు:

A1 నుంచి A7 వరకు: ఏడుగురు నిందితులను 12 న అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి (హైదరాబాద్ జైలు) రిమాండ్‌కు తరలించారు.

A8 నుంచి A20 వరకు: 13 మంది నిందితులను 13 న , అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచడం జరిగింది.

1). చిక్రం రాము (38) s/o జగరావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.(సర్పంచ్)

2). పెందూర్ బాదు పటేల్ ఏ పెందూర్ బదిరావు (33) ఎ/శీ బందు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.(పటేల్)

3). పెందూర్ మారుతి (38) s/o జైతు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.(మాజీ ఎంపిటిసి)

4). చాకటి ఇంద్రకాంత్ (28) s/o రాములు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

5). సెడ్మాకే భీంరావు (27) s/o సోను, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

6). పెందూర్ అరుణ్ కుమార్ (32) s/o లక్ష్మణ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

7). పెందోర్ శ్రీరామ్ (32) s/o జ్యోతిరామ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

8). పెందోర్ జ్యోతిరామ్ (59) s/o పెందోర్ మోతిరామ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

9). కినక భీంరావు (64) s/o కినక రాజు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

10). పెందూర్ మహేశ్వర్ (35) s/o పెందోర్ రాజేశ్వర్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.4

11). మడావి కృష్ణ (26) s/o మడావి సోనేరావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

12). పెందూర్ రవి (26) s/o పెందూర్ జ్యోతిరామ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

13). పోయం తిరుపతి (18) s/o పోయం శంభు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

14). ఆత్రం జల్పతిరావు (55) s/o ఆత్రం మాణిక్రావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

15). పెందూర్ మనోహర్ (45) s/o పెందూర్ జంగు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

16). సిడం నరేష్ (21) s/o సిడం భీంరావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

17). గడ్డం విజయ్ కుమార్ (25) s/o గడ్డం రాజన్న, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

18). చేదం శ్రీనివాస్ (31) s/o చేదం పెద్దయ్య, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

19). పెందోర్ సోము (37) s/o పెందూర్ లచ్చు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

20). పోయం గంగారాం (37) s/o పోయం చిత్రు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

దాడిలో పాల్పడిన ఇతరుల పాత్ర పై దర్యాప్తు కొనసాగుతుందని, దాడిలో పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని తెలియజేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ: పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో వారిపై దాడి చేయడం, విధులకు ఆటంకం కలిగించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని పోలీసులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్ పాల్గొన్నారు.

# జనగణన-2027ను పక్కాగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**




వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : జనగణన--2027లో భాగంగా చేపట్టనున్న జనాభా గణన (పాపులేషన్ ఇన్యుమరేషన్) ప్రక్రియలో ప్రతి ఒక్కరి వివరాలు సమగ్రంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు కావాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. ?మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు కీలక సూచనలు చేశారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే గృహ జాబితా (హౌస్ లిస్టింగ్) తయారీ ప్రక్రియ విజయవంతంగా పూర్తికాగా, తదుపరి చేపట్టనున్న జనాభా గణనలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. శిక్షణలో నేర్చుకున్న విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు సైతం నాణ్యమైన శిక్షణ అందించి, గణన పరిధి నుంచి ఏ ఒక్క భవనం లేదా ఇల్లు తప్పిపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, అందరూ సమన్వయంతో పనిచేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.?ఈ సమావేశంలో జిల్లా ప్రణాళికా అధికారి (సిపిఓ) హరికృష్ణ, సెన్సస్ ట్రైనింగ్ అధికారులు సుల్తాన్, హరిత తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

**- వనపర్తి ఆర్డీఓ సుబ్రహ్మణ్యం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : రైతులకు ప్రస్తుతం ఉన్న భూ సమస్యలతో పాటు భవిష్యత్తులోనూ ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూముల రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని వనపర్తి ఆర్డీఓ సుబ్రహ్మణ్యం సర్వేయర్లను ఆదేశించారు. ?మంగళవారం ఆయన పెద్దమందడి మండలం వీరాయిపల్లి, ఘన్‌పూర్ మండలం మల్కాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మల్కాపూర్ సర్వే మరో వారం రోజుల్లో పూర్తవుతుందని, వీరాయిపల్లి గ్రామంలో విస్తీర్ణం సర్వే పూర్తి కాగా.. బుధవారం నుంచి పట్టా భూములలో ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రారంభమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ?రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులతో ఆర్డీఓ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ రీసర్వే ద్వారా రైతులకు భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు తలెత్తవని తెలిపారు. కాబట్టి రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు





వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్వయుజ మాస శుక్లపక్ష తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఆయన సతీమణి శారదా రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ ఎమ్మెల్యే దంపతులకు వేదాశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా జనరల్ సెక్రెటరీ బ్రహ్మచారి, ఎస్ ఎల్ ఎన్ రమేష్, కౌన్సిలర్లు పితాంబరం, రవి యాదవ్, శాంతికుమార్ గౌడ్, పరశురాం, చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**




వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, పర్యాటక శాఖ ఎండీ వల్లూరు క్రాంతి జిల్లా అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వనపర్తి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ హాజరయ్యారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్టోబర్ 14న వైద్య ఆరోగ్య శాఖ, 15న మహిళా శిశు సంక్షేమ శాఖ, 16న గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, డీపీఆర్వో సీతారాం, డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, డీడబ్ల్యూఓ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీకి ప్రతిష్ఠాత్మక జెసిఐ అక్రిడిటేషన్

## రోగి భద్రత, వైద్య నాణ్యత, క్లినికల్ ఫలితాల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు గుర్తింపు



హైదరాబాద్, అక్టోబర్ 12, 2026: కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ఆరోగ్య సేవల గుర్తింపు సంస్థలలో ఒకటైన జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ (జెసిఐ) నుంచి అక్రిడిటేషన్‌ను పొందింది. ఈ గుర్తింపుతో రోగి భద్రత, వైద్య నాణ్యత, క్లినికల్ ఎక్సలెన్స్ విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుంటున్న కొద్దిమంది ఆసుపత్రుల జాబితాలో కేర్ హాస్పిటల్స్ స్థానం సంపాదించింది. ఈ అక్రిడిటేషన్ ద్వారా రోగులకు అత్యున్నత భద్రతా ప్రమాణాలు, మెరుగైన చికిత్సా ఫలితాలు, సంక్రమణ నియంత్రణలో కట్టుదిట్టమైన విధానాలు, మరియు ప్రపంచ స్థాయి ఉత్తమ వైద్య పద్ధతులకు అనుగుణంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయనే భరోసా లభిస్తుంది. ఆరోగ్య రంగంలో అత్యున్నత ప్రమాణంగా పరిగణించబడే జెసిఐ, రోగి సంరక్షణ, క్లినికల్ ప్రోటోకాల్స్, ఔషధాల నిర్వహణ, నాణ్యతా పరిపాలన, ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్, రోగి భద్రత వంటి కీలక అంశాలపై కఠినమైన అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా ఆసుపత్రులను మూల్యాంకనం చేస్తుంది. ఆసుపత్రి క్లినికల్ మరియు ఆపరేషనల్ విధానాలపై సమగ్ర సమీక్ష అనంతరం ఈ గుర్తింపు లభించింది. నాణ్యత, భద్రత, నిరంతర మెరుగుదలలను ప్రతి రోగి సేవలో భాగంగా నిలబెట్టేందుకు వైద్యులు, నర్సులు, కేర్‌గివర్లు, సపోర్ట్ సిబ్బంది చేసిన సమిష్టి కృషికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సీఈఓ డా. పవన్ కుమార్ మాట్లాడుతూ ,, “ బిరోగులు తమ జీవితంలో అత్యంత కీలకమైన సందర్భాల్లో మాపై విశ్వాసం ఉంచుతారు. కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీలో ప్రతి రోగి సేవ వెనుక ఉన్న వ్యవస్థలు, ప్రక్రియలు, నాణ్యతా సంస్కృతి ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని జెసిఐ అక్రిడిటేషన్ నిర్ధారిస్తోంది. అంతేకాకుండా, నిరంతర మెరుగుదల, ఆవిష్కరణలు, అత్యున్నత వైద్య సేవలు అందించడంలో మా నిబద్ధతకు ఇది గుర్తింపు. భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య సేవల నెట్‌వర్క్‌లలో ఒకటిగా, క్లినికల్ ఎక్సలెన్స్, రోగి-కేంద్రిత సేవలు, మెరుగైన వైద్య ఫలితాల ద్వారా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంపై మా దృష్టి కొనసాగుతుందిబి ” అని అన్నారు.




నీలేష్ గుప్తా, రీజినల్ సీఈఓ, కేర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ , “ బిఈ విజయానికి మా వైద్యులు, నర్సులు, క్లినికల్ బృందాలు, సపోర్ట్ సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా చూపిన అంకితభావం, సమిష్టి కృషి కారణం. జెసిఐ అక్రిడిటేషన్ అనేది కేవలం మా ప్రక్రియలకు లభించిన గుర్తింపు మాత్రమే కాదు; ప్రతి రోజు సురక్షితమైన, సానుభూతితో కూడిన, ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించాలనే మా బృందం నిబద్ధతకు ప్రతిబింబంబి ”అని పేర్కొన్నారు. ఈ మైలురాయి ద్వారా కేర్ హాస్పిటల్స్ అధునాతన ఆరోగ్య సేవల కోసం విశ్వసనీయ కేంద్రంగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. అలాగే దేశంలోనే అత్యంత విశ్వసనీయ ఆరోగ్య సేవల నెట్‌వర్క్‌ను నిర్మించే దిశగా మరో కీలక అడుగు వేసింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, కేర్ హాస్పిటల్స్ క్లినికల్ ఎక్సలెన్స్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడం, రోగుల అనుభవాన్ని మెరుగుపరచడం, సురక్షితమైన, విశ్వసనీయమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలను సమాజానికి అందుబాటులో ఉంచడం పట్ల తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటిస్తోంది.

CARE Hospitals గురించి:

CARE Hospitals అనేది ‘Aster DM Quality Care Limited’లో ఒక భాగం. Aster DM Healthcare Limited మరియు Quality Care India Limited విలీనం ద్వారా ఏర్పడిన ఈ సంస్థ, భారతదేశంలోని ప్రముఖ సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవల సంస్థలలో ఒకటిగా నిలిచింది. ఈ ఉమ్మడి సంస్థ Aster DM, CARE Hospitals, Evercare మరియు KIMSHEALTH అనే నాలుగు ప్రముఖ ఆరోగ్య సంరక్షణ బ్రాండ్‌లను ఏకం చేసింది. తద్వారా, 28 నగరాల్లో 39 ఆసుపత్రులు మరియు 10,600కు పైగా పడకల నెట్‌వర్క్‌తో కూడిన విస్తృతమైన మరియు వైవిధ్యభరితమైన ఆరోగ్య సంరక్షణ వేదికను ఇది ఏర్పాటు చేసింది. భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థలలో ఒకటైన CARE Hospitals, వివిధ వైద్య విభాగాలలో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. రోగి-కేంద్రీకృత సంరక్షణ, ఆవిష్కరణలు మరియు సామాజిక ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను మెరుగుపరచడంలో CARE Hospitals కీలక పాత్ర పోషిస్తోంది. CARE Hospitals గ్రూప్ భారతదేశంలోని 6 రాష్ట్రాల్లోని 7 నగరాల్లో 17 ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను నిర్వహిస్తోంది. ఈ నెట్‌వర్క్ హైదరాబాద్, భువనేశ్వర్, విశాఖపట్నం, రాయ్‌పూర్, నాగ్‌పూర్, ఇండోర్ మరియు ఔరంగాబాద్ నగరాల్లో తన సేవలను అందిస్తోంది. దక్షిణ మరియు మధ్య భారతదేశంలో ప్రాంతీయ అగ్రగామిగా మరియు దేశవ్యాప్తంగా ఉన్న టాప్ 5 ఆసుపత్రి నెట్‌వర్క్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన CARE Hospitals, 3000కు పైగా పడకల సామర్థ్యంతో 33కి పైగా వైద్య విభాగాలలో సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి: రాజు రెడ్డి ముప్ప, లీడ్ - PR & మీడియా కమ్యూనికేషన్స్ (India-2), Aster DM Quality Care Ltd. మొబైల్: ౦91 9346076750.

# మెడికవర్ ఆసుపత్రిలో వరుస మరణాల కలకలం

## కిడ్నీలో రాయి అని చేరిన యువతి 10 రోజులకే బలి



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 13,విజన్ ఆంధ్ర: హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి మెడికవర్‌లో వరుస మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కిడ్నీలో చిన్నపాటి రాయి ఉందని సాధారణ చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన 26 ఏళ్ల యువతి పది రోజుల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. మృతురాలిని ఐశ్వర్యగా గుర్తించారు. ఆమెకు పెళ్లయి కేవలం నెల రోజులే అయిందని, ఆమె తండ్రి మల్కాజ్‌గిరి కోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాల ప్రకారం, ఐశ్వర్యకు కిడ్నీలో 2ఎంఎం స్టోన్ ఉందని గుర్తించి మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చేరిన మొదటి రోజు ఆమె పూర్తిగా ఆరోగ్యంగా ఉందని, ఎలాంటి తీవ్రమైన సమస్యలు లేవని వైద్యులు చెప్పారని, మరుసటి రోజు డిశ్చార్జ్ చేస్తామని హామీ ఇచ్చారని మృతురాలి మామ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మరుసటి రోజు ఉదయాన్నే ఆమెను హఠాత్తుగా ఐసీయూకి తరలించారని, ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నిస్తే కొంచెం క్రిటికల్‌గా ఉందని చెప్పి దాటవేశారని ఆరోపించారు. తనతో పాటు నడుచుకుంటూ ఆసుపత్రికి వచ్చిన అమ్మాయి ఇప్పుడు విగతజీవిగా మారిందని, ఇది పూర్తిగా ఆసుపత్రి నిర్లక్ష్యమేనని ఆయన కన్నీరుమున్నీరయ్యారు. యువతి బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు ప్రకటించిన తర్వాత కూడా, డబ్బులు వసూలు చేయడం కోసమే ఇంకా చనిపోలేదంటూ నాటకాలు ఆడుతున్నారని కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటివరకు చికిత్స పేరుతో రూ.7 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు వసూలు చేశారని, ఇంకా డబ్బులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. కిడ్నీ సమస్య కోసం వస్తే సర్జరీ చేశారని, సర్జరీ చేస్తే ఇతర సమస్యలు వస్తాయని ముందుగా ఎందుకు చెప్పలేదని ప్రశ్నిస్తున్నారు. కిడ్నీ సమస్యతో వస్తే వేరే సమస్యలు ఉన్నాయని ఇప్పుడు కొత్త కథలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై మృతురాలి సహచర న్యాయవాది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికవర్ ఆసుపత్రి కచ్చితంగా మూతపడాల్సిందేనని, కిడ్నీలో 2ఎంఎం స్టోన్ ఉంటే మనిషి చనిపోతారా అని ప్రశ్నించారు. ప్రదీప్ మిశ్రా అనే వైద్యుడు మీ పాప 200 ఏళ్లు బతుకుతుందా అని హేళనగా మాట్లాడాడని, సారీ చెప్తున్నాం కదా ఇంకేంటి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. మా న్యాయవాదులందరూ వస్తున్నారని, ఆసుపత్రిని తగలబెడతామని ఆవేశంతో అన్నారు. అంతేకాకుండా, మెడికవర్ ఆసుపత్రిలో గత నెలలో ఇదే తరహాలో 10 మంది చనిపోయారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసలు తెలంగాణలో ఉన్నారా లేదా అని ప్రశ్నిస్తూ, ఇలాంటి కార్పొరేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని బాధిత కుటుంబం కోరుతోంది.

# పుష్కరాల పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలి

## కందకుర్తి, యంచ పుష్కర ఘాట్ల వద్ద పనులను పరిశీలించిన కలెక్టర్





నిజామాబాద్, అక్టోబర్ 13 :( విజన్ ఆంధ్ర ) గోదావరి పుష్కరాల పనులను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, నిర్ణీత కాల వ్యవధిలో అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో పనులు జరిగేలా క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని అన్నారు. గోదావరి, మంజీర, హరిద్ర నదుల కలయికతో త్రివేణి సంగమ ప్రాంతంగా భాసిల్లుతున్న రెంజల్ మండలం కందకుర్తి వద్ద గల పుష్కర ఘాట్ తో పాటు, నవీపేట మండలం యంచ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న పుష్కర ఘాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి సందర్శించారు. కందకుర్తి వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పుష్కర ఘాట్ నిర్మాణం, ఆలయ అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే గోదావరిలో నీటి ప్రవాహం కారణంగా ఇరిగేషన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనుల విషయంలో కొంత జాప్యం జరుగుతోందని సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నీటి ప్రవాహం తగ్గిన వెంటనే పనులను వేగవంతంగా చేపట్టి, మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల ప్రగతిని వారానికి కనీసం రెండు పర్యాయాలు పర్యవేక్షణ చేయాలని ఆర్డీఓ, తహసీల్దార్లకు సూచించారు. అప్రోచ్ రోడ్లు, కల్వర్టుల ఏర్పాటు వంటి పనులను ఏకకాలంలో సమాంతరంగా చేపట్టేలా చూడాలన్నారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులు కొనసాగుతున్న దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద పోలీస్ పెట్రోలింగ్ తో పాటు గ్రామ పాలన అధికారులు, లష్కర్ లు నిరంతరం సందర్శిస్తూ నిఘా ఉంచాలన్నారు. పనులను చేపట్టే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలన్నారు. యంచ వద్ద చేపట్టనున్న పుష్కర ఘాట్, పార్కింగ్ ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు రవాణా వసతి, పార్కింగ్, టాయిలెట్స్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పిండ ప్రదానం, కేశ ఖండనం నిర్వహించుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు.



భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, భద్రతతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు శ్రవణ్, వెంకట రమణ, దేవాదాయ, పంచాయతీరాజ్, నీటి పారుదల తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి






వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర) : మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని టీపీసీసీ నియమించింది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నేతలు, సంబంధిత వర్గాలతో సమన్వయం చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.

# కోటి రూపాయలతో మంత్రి జూపల్లి కృష్ణారావు బాత్రూమ్ రిపేర్‌కు టెండర్లు

## - బంజారాహిల్స్‌లో కలకలం


GOVERNMENT OF TELANGANA
ROADS & BUILDINGS DEPARTMENT
TENDER DOCUMENT
VOLUME-I



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 13, విజన్ ఆంధ్ర: తెలంగాణ ప్రభుత్వంలో మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతులకు భారీగా నిధులు ఖర్చు చేస్తున్న వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో నివసిస్తున్న రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాసంలో బాత్రూమ్ రిపేర్ మరియు ఇతర చిన్నపాటి మరమ్మతు పనుల కోసం రోడ్లు, భవనాల శాఖ టెండర్లను ఆహ్వానించింది. ఈ పనులకు అంచనా వ్యయాన్ని రూ.92,63,371 గా నిర్ణయించడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దాదాపు కోటి రూపాయలతో బాత్రూమ్ రిపేరా అంటూ ప్రతిపక్షాలు, నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్లు, భవనాల శాఖ జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్ ప్రకారం, బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ఉన్న మంత్రి అధికారిక బంగ్లాలో చాలా కాలంగా లీకేజీ సమస్యలు వేధిస్తున్నాయి. బాత్రూమ్‌లలో వాటర్ ప్రూఫింగ్ దెబ్బతినడం, పాత ప్లంబింగ్ పైప్‌లైన్లు పాడవడం, టైల్స్ ఊడిపోవడం, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ మార్చాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. అందుకే శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయడానికి ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్లు పిలిచారు. ఈ పనుల్లో కేవలం బాత్రూమ్ మాత్రమే కాకుండా, దానికి అనుబంధంగా ఉన్న స్ట్రక్చరల్ రిపేర్లు, పెయింటింగ్, ఇతర చిన్న సివిల్ పనులు కూడా ఉన్నాయని టెండర్ డాక్యుమెంట్‌లో వివరించారు. అయితే ప్రభుత్వం చెబుతున్న కారణాలను ప్రతిపక్షాలు కొట్టిపారేస్తున్నాయి. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో రోడ్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులకు కనీస మరమ్మతులు కూడా నోచుకోవడం లేదని, కానీ మంత్రుల నివాసాలకు మాత్రం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవలే మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ నివసిస్తున్న బంజారాహిల్స్ క్వార్టర్స్ నంబర్ 29 మరమ్మతులకు రూ.76 లక్షలు కేటాయించినప్పుడు కూడా ఇదే తరహా విమర్శలు వచ్చాయి. మొత్తం మంత్రుల క్వార్టర్స్ నిర్వహణకు రూ.1.06 కోట్లు కేటాయించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీశాయి. ఇప్పుడు ఒకే ఒక్క మంత్రి బాత్రూమ్ రిపేర్‌కే దాదాపు రూ.93 లక్షలు అనడం ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ టెండర్ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోటి రూపాయల బాత్రూమ్‌లో బంగారు కుళాయిలు పెడతారా, విదేశాల నుంచి టైల్స్ తెప్పిస్తారా అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి కోటి రూపాయలు సరిపోతుంటే, మంత్రి బాత్రూమ్ రిపేర్‌కే అంత మొత్తం ఖర్చు చేయడం విడ్డూరంగా ఉందని కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి, తెలంగాణలో మంత్రుల బంగ్లాల మరమ్మతుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న తీరు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది.

# రోగులకు మందుల కొరత.. బయట మాత్రల గుట్టలు..!



## ప్రజల సొమ్ము చెత్త కుప్పలోకి.! సిద్దిపేటలో కలకలం!

- ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
- మందుల నిల్వలు, పంపిణీ లెక్కలపై అనుమానాలు..!!
- నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.!




సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర ) : ఒకవైపు తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సామాన్య ప్రజలకు అవసరమైన కనీస మందులు దొరకక, పేద ప్రజలు ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ, అందుకు భిన్నంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ప్రజలకు ఉచితంగా అందాల్సిన ప్రభుత్వ మందులను (మాత్రలను) కుప్పలుగా రోడ్డుపై, బయట పడేసిన ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది బాధ్యతారాహిత్యంతో ప్రజలకు





ఉపయోగపడాల్సిన విలువైన మందులను ఇష్టానుసారంగా వీధి పాలు చేసిన దృశ్యాలు చూసి స్థానిక పట్టణ ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల ఆగ్రహం - అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

ప్రభుత్వం పేదల వైద్యం కోసం కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తుంటే, ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆ ఫలాలు ప్రజలకు అందకుండా నేలపాలవుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. "గ్రామాల్లో మందులు లేక పేదలు అల్లాడుతుంటే, ఇక్కడ వేల సంఖ్యలో ఉన్న మాత్రలను ఇలా చెత్తలా పడేయడం దారుణం. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన మందులను పాడు చేసిన బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి." లక్షలాది రూపాయల విలువైన మందులను ప్రజలకు పంపిణీ చేయకుండా, ఇలా బయట పడేయడం వెనుక ఉన్న అసలు కారణాలు ఏంటో తేల్చాలని, సంబంధిత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కఠిన చర్యలు తీసుకుంటాం

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరణ**

ఈ ఘటనపై వివాదం చెలరేగడంతో స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరణ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మందులు పడేసిన సంఘటన చాలా శోచనీయమని పేర్కొన్నారు. ఈ ఘటనకు కారకులైన సిబ్బంది మరియు అధికారులను గుర్తించేందుకు తక్షణ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో అలసత్వం వహించి, ప్రభుత్వ ఆస్తులను, మందులను నిర్లక్ష్యంగా పడేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పర్మనెంట్ చేయాలి జీతాలు పెంచాలి!

***వైద్యశాఖ కాంట్రాక్ట్ సిబ్బంది మహాధర్నా - నాగర్ కర్నూల్ లో హై టెన్షన్***



తెలంగాణ స్టేట్ బ్యూరో, నాగర్ కర్నూల్ విజన్ ఆంధ్ర (13 అక్టోబర్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళన పతాక స్థాయికి చేరింది. తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని, జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జీఓజా తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద వందలాది మంది వైద్య సిబ్బంది రోడ్డుపై బైఠాయించారు. వారి చేతుల్లో ఉన్న ప్లకార్డులు, బ్యానర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా ఒక పెద్ద బ్యానర్ పై రాసి ఉన్న నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని కలిచివేస్తోంది...

***"కోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడిన మేము... నేడు మా భవిష్యత్తు కోసం పోరాడుతున్నాం!"***

అవును.. కరోనా అనే మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలో సొంత ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల ప్రాణాలు కాపాడిన వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఆశా వర్కర్లు నేడు తమ ఉద్యోగ భద్రత కోసం రోడ్డెక్కి రావాల్సి వచ్చింది. ఫోటోలో చిన్న పిల్లలతో సహ మహిళా ఉద్యోగులు నిస్సహాయంగా కూర్చున్న దృశ్యం చూస్తే కన్నీళు ఆగడం లేదు.

***ధర్నాలో పాల్గొన్న సిబ్బంది ఆవేదన ఇలా ఉంది...***

"కరోనా వంటి క్లిష్ట సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించింది మేమే. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు కష్టపడి పనిచేస్తున్నా కాంట్రాక్ట్ పేరుతో తక్కువ జీతంతో మమ్మల్ని మోసం చేస్తున్నారు. పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేయిస్తూ జీతం మాత్రం మూడో వంతు ఇస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మమ్మల్ని పర్మనెంట్ చేయాలి" అని కంటతడి పెట్టుకున్నారు.

***వారి ప్రధాన డిమాండ్లు ఇవే...***

***1. పెండింగ్ ఇంక్రిమెంట్లు వెంటనే విడుదల చేయాలి:***
2022 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న 5 శాతం వార్షిక ఇంక్రిమెంట్, 8 శాతం కాస్ట్ ఇంక్రిమెంట్ ను వెంటనే విడుదల చేయాలి. నాలుగు సంవత్సరాలుగా ఇంక్రిమెంట్ లేకుండా అదే జీతంతో పని చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

***2. GO 60 & GO 1195 ను వెంటనే అమలు చేయాలి:***
సీఐటీ ఉద్యోగులకు సంబంధించిన GO: 60 ఇ 1195 ప్రకారం వేతనాలు, అలవెన్సులు, ఇతర సౌకర్యాలను వెంటనే అమలు చేయాలని జీఓజా నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

***3. కాంట్రాక్ట్ విధానం రద్దు - పర్మనెంట్ చేయాలి:***
కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి అందరినీ పర్మనెంట్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ESI, PF, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలి.

***4. సమాన పనికి సమాన వేతనం:***
పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేయిస్తున్నందున సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. ప్రస్తుతం ఇస్తున్న తక్కువ జీతాలను పెంచాలి.

***ప్రభుత్వానికి అల్టిమేటం - సేవలు బంద్:***
తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గాంజ లు, జఇజ లలో వైద్య సేవలు పూర్తిగా నిలిపివేసి రిలే నిరాహార దీక్షలు చేస్తామని, అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని సీఐటీ జీఓజా తెలంగాణ రాష్ట్ర నాయకులు హెచ్చరించారు. ఈ సమ్మె వల్ల నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి, కోవిడ్ యోధులుగా పని చేసిన వారికి న్యాయం చేయాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# వృద్ధాశ్రమ భూమి వద్ద దాడి కలకలం!

## పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ భూమి కబ్జాకు యత్నిస్తున్నారని ఆరోపణ

## కత్తులు, బీరు సీసాలు, రాళ్లతో దాడి.. నలుగురికి గాయాలు

## భూమిని కాపాడాలి.. ఘటనపై సమగ్ర విచారణ జరపాలి: సీపీఎం డిమాండ్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (విజన్ ఆంధ్ర): పేదలకు ఆశ్రయం కల్పించేందుకు వృద్ధాశ్రమం నిర్మించాలనుకున్న భూమి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్‌కు చెందిన నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, స్థలాన్ని సందర్శించిన ట్రస్ట్ ప్రతినిధులు, సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులపై దాడి జరిగిందని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనలో పలువురు గాయపడగా, నలుగురు కార్యకర్తలు ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఉపయోగపడాల్సిన భూమి వివాదంలో దాడి జరగడాన్ని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

### నాలుగు ఎకరాల భూమిపై వివాదం

గండిమైసమ్మ ప్రధాన రహదారిపై బౌరంపేట కమాన్ నుంచి బహదూర్‌పల్లి చౌరస్తాకు వెళ్లే మార్గంలో కుడివైపున ఉన్న సర్వే నంబర్ 259లో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్‌కు చెందిన నాలుగు ఎకరాల భూమి ఉందని నాయకులు తెలిపారు. పేద ప్రజలకు ఆశ్రయం కల్పించేందుకు వృద్ధాశ్రమం నిర్మించాలనే లక్ష్యంతో ఈ భూమిని కొనుగోలు చేసినట్లు వివరించారు. అయితే, ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

### కత్తులు, బీరు సీసాలతో దాడి చేశారని ఆరోపణ

భూమిని సందర్శించేందుకు వెళ్లిన ట్రస్ట్ సభ్యులు, సీపీఎం నాయకులపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అనుచరులుగా పేర్కొంటున్న వ్యక్తులు దాడికి పాల్పడ్డారని సీపీఎం నాయకులు ఆరోపించారు. సుమారు 200 మందికి పైగా వ్యక్తులు అక్కడికి చేరుకుని కత్తులు, బీరు సీసాలు, రాళ్లతో దాడి చేశారని పేర్కొన్నారు. భూమి తమదేనని, ఎందుకు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించిన వారిపై దాడి జరగడంతో పలువురికి గాయాలయ్యాయని తెలిపారు. నలుగురు కార్యకర్తలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు.

### నకిలీ పత్రాలపై సమగ్ర విచారణకు డిమాండ్

సర్వే నంబర్ 259లోని భూమికి సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారుల వద్ద విచారణ కొనసాగుతోందని సీపీఎం నాయకులు తెలిపారు. నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లు సృష్టించి భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. భూమి హక్కులపై స్పష్టత వచ్చే వరకు ఎలాంటి వివాదాస్పద చర్యలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

### దాడిని ఖండించిన రాష్ట్ర, జిల్లా నాయకులు

ఈ ఘటనను సీపీఎం రాష్ట్ర నాయకులు డి.జి. నరసింహారావు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం తీవ్రంగా ఖండించారు. పేద ప్రజల సంక్షేమం కోసం వృద్ధాశ్రమం నిర్మించాలన్న భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, గాయపడిన కార్యకర్తలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వం స్పందించాలి

పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్‌కు చెందిన నాలుగు ఎకరాల భూమిని తక్షణమే పరిరక్షించాలని, దాడి ఘటనపై సమగ్ర విచారణ జరపాలని సీపీఎం నాయకులు కోరారు. రెవెన్యూ విచారణను పారదర్శకంగా పూర్తి చేసి భూమి హక్కులపై స్పష్టత తీసుకురావాలని, కబ్జా ఆరోపణలపై బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపయోగపడాల్సిన వృద్ధాశ్రమ భూమి వివాదంపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ సభ్యులు శ్రీరాములు, చౌదరి, సూర్యప్రకాశ్, సోమిరెడ్డి, వెంకటరామయ్యతో పాటు సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు ఏ. అశోక్, జి. శ్రీనివాసులు, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరామయ్య, వెంకన్న, లక్ష్మణ్, నరేష్, లింగస్వామి, శంకర్, రాథోడ్ సంతోష్, శ్రీనివాస్ తదితర జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిని వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించాలి

***వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ డిమాండ్***



హైదరాబాద్:అక్టోబర్ 13; తెలంగాణ రాష్ట్రంలో రాబోయే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల్లో వడ్డెర సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మందికి పైగా జనాభా కలిగిన వడ్డెర సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో వెనకబడి ఉన్న తమ వర్గానికి ప్రభుత్వం తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ లెక్కల్లో వడ్డెర సామాజిక వర్గం జనాభా తక్కువగానమోదవుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని రంగాల్లో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న వడ్డెరలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల్లో వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవిని కేటాయించి, తమ వర్గానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు శివకుమార్, గౌరవ అధ్యక్షులు రూపాన్ని లోకనాథం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోడస్ రవి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, పిట్ల గోపాల్ పాల్గొన్నారు.

# కరెంటు కోతలకు నిరసన బి ఆర్ ఎస్ ధర్నా

**- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**





సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 13: సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని అన్నసాగర్ సబ్‌స్టేషన్ వద్ద బీ ఆర్ ఎస్ నాయకుల ధర్నా. అందోల్, ప్రభాత ఉదయం : విద్యుత్ కోతలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని అన్న సాగర్ సబ్‌స్టేషన్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అప్రకటిత విద్యుత్ కోతల వలన రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు పుణ్యాన కారణాలు పంటలు ఎండిపోయినట్లు చెప్పారు. రైతులకు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇక నైనా నిర్లక్ష్య ధోరణి విడనాడి కోతలు లేకుండా 12 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జైపాల్ రెడ్డి జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరు శివ శేఖర్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డివి నాగభూషణం, మాజీ ఎంపీపీ అధ్యక్షులు బాలయ్య, నాయకులు లింగ గౌడ్ లక్ష్మి కాంత్ రెడ్డి చాపల వెంకటేశం ఠాకూర్ మాజీ సర్పంచ్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.